ఆంధ్రసచిత్రవారపత్రిక

ప్రతి శుక్రవారం | కొత్త సీరియల్స్‌తో, వ్యంగ్య చిత్రాలతో, తాజా సినీవార్తలతో వెలువడుచున్నది | తప్పక చదవండి

ఉదయం

విజయవాడ
గురువారం
6—3—1975
THE ANDHRAPATRIKA
Regd. H / VI. No. 49

ఆంధ్రపత్రిక

FOUNDER: DESODHARAKA K. NAGESWARA RAO

సంపుటం : 61
సంచిక : 329
పుటలు : 6
వెల : 25 పైసలు

శ్రీ కొత్త మాధవరావు ప్రజాసేవ

మాధవరావు జీవితభిమానులు అంతేకాకుండా కార్యకర్తలు దాదాపు రెండువేల మందికి పైగా పుట్టిన రోజులకే కాక, యితరులకు కూడా సేవాకేంద్రాన్ని నెలకొల్పి ప్రతి సం.ము దాని వార్షికోత్సవం జరుపుతూ తన పాలసీదార్లతో సన్నిహితత్వం కలిగించుకోవడం చాలగొప్ప విషయం.

ఇట్లు, కె. ఆర్. పూరి, చైర్మన్
ఎల్. ఐ. సి. ఆఫ్ ఇండియా.

ప్రజల కోర్కెలను పెడచెవిని పెడితే ప్రజాస్వామ్యానికి ప్రమాదం: లోక్‌సభలో మోహన్ ధారియా హెచ్చరిక

న్యూఢిల్లీ, మార్చి 5 : జయప్రకాశ్ నారాయణతో సంప్రదింపులు జరపాలని తాను చెప్పడం కాంగ్రెసు పార్టీ అంగీకృత విధానాలకు అనుగుణమేనని కేంద్ర మంత్రివర్గం నుంచి వైదొలగిన శ్రీ మోహన్‌ధారియా నేడు లోక్‌సభలో చేసిన ప్రకటనలో పేర్కొన్నారు.

శ్రీ ధారియా అరగంటసేపు ప్రసంగించారు.

కాంగ్రెసు పార్టీ ప్రజలకు చేసిన వాగ్దానాలను నెరవేర్చలేదని, వాగ్దానాలు మరచిపోతూ, నిరాశ పెరిగే పరిస్థితి రాకూడదని ఆయన హెచ్చరించారు.

తనను రాజీనామా చేయాలని కోరుతూ ప్రధానమంత్రి మార్చి ఒకటవ తేదీన పంపిన లేఖను, దానిపై రాష్ట్రపతికి తాను పంపిన రాజీనామా లేఖ ప్రతులను ఆయన సభముందు ఉంచారు.

1971, 1972 సంవత్సరాలలో కాంగ్రెసు ప్రకటించిన కార్యక్రమాలను, ఇతర రాజకీయ పార్టీలుగాని లేదా వ్యక్తులుగాని చేపట్టినందువల్ల, ఏ సాకుతోనైనా మనం ఈ విధానాలు, కార్యక్రమాల నుంచి వైదొలగడం ఎలా సాధ్యమని, ఇతరులు ఈ కార్యక్రమాలను చేపట్టినప్పుడు వారితో అర్థవంతమైన చర్చలు జరపడం పార్లమెంటరీ ప్రజాస్వామ్యానికి అనుగుణమని శ్రీ ధారియా పేర్కొన్నారు.

ధారియా ప్రసంగిస్తున్నప్పుడు సి. పి. ఐ. మినహా మిగతా ప్రతిపక్షాల సభ్యులు హర్షధ్వానాలు చేశారు.

పెక్కుమంది ప్రతిపక్ష సభ్యులు తమ స్థానాలలో నుంచి లేచివెళ్లి శ్రీ ధారియాను అభినందిస్తూ కరచాలనం చేశారు.

ధారియా తమ పార్టీని విమర్శించిన సందర్భాలలో సి. పి. ఐ. సభ్యులు అడ్డు వచ్చారు. కాంగ్రెసు సభ్యులు కిమ్మనకుండా కూర్చున్నారు.

మంత్రివర్గంలో మోస పూరితమైన వ్యక్తులను కొనసాగిస్తే ప్రభుత్వానికి గల ప్రతిష్ఠ తెల్బుతిన గలదని గత ఏడాది అక్టోబరు 4న తాను ప్రధాన మంత్రిని కలుసుకుని చెప్పానని ధారియా అన్నప్పుడు ప్రతిపక్ష సభ్యులు సుదీర్ఘ హర్షధ్వానాలు చేశారు.

తాను అనేకసార్లు చేసిన సూచనలను ప్రధాన మంత్రి పట్టించుకోలేదని దీనివల్ల తంగా అసోపాలు పెరిగాయని ఆయన తెలిపారు.

ప్రజాస్వామ్యంలోగాని లేక మరే వ్యవస్థలోగాని అనీతి చర్యలను కాపాడుతూ, నిజాయితీ పరులను అణచివేస్తే ఆ వ్యవస్థ ఎంతో కాలం నిలవజాలదని ధారియా హెచ్చరించారు.

జయప్రకాశ్‌తో చర్చలు గురించి తాను తెలిపిన అభిప్రాయాలు కాంగ్రెసు పార్టీలో పనాథోరణికి అనుగుణంగా లేదని ప్రధాన మంత్రి మార్చి ఒకటవ తేదీన తనకు వ్రాసిన లేఖలో పేర్కొన్నారని, తనకు ఏవైనా అనుమానాలు వుంటే వాటిని ప్రధాన మంత్రికి తెలియ పరచడం తన విధి అని తెలిపారని, దీన్ని బట్టి, ప్రధానమంత్రి వచ్చిన నిర్ణయాలకు ప్రాతిపదిక ఏమిటో తనకు అర్థం కావడం లేదని ఆయన చెప్పారు.

ప్రధాన మంత్రికి, ఆమె పార్టీకి తన అభిప్రాయాలు తెలియడానికి కాంగ్రెసు పార్టీ సభలను, ఇతర సమావేశాలను వేదికలుగా,

మిగతా 2 వ పేజీలో

ఉద్యమం లక్ష్యాలు: రాజకీయ పార్టీలకు జయప్రకాష్ విజ్ఞప్తి

న్యూఢిల్లీ, మార్చి 5 : ఉద్యమాన్ని ఏ పార్టీ కూడా తన ప్రయోజనాలకు ఉపయోగించుకోరాదని తమ ఉద్యమాన్ని సమర్థిస్తున్న రాజకీయ పార్టీలకు సర్వోదయ నాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయన్ విజ్ఞప్తి చేశారు.

బీహార్ ఉద్యమంపై విశ్వవిద్యాలయ ఉపాధ్యాయుల అఖిలభారత సమావేశాన్ని శ్రీ జయప్రకాశ్ ప్రారంభిస్తూ దేశంలో శాంతియుత సామాజిక విప్లవాన్ని సాధించడానికి ఉద్యమం ప్రజా ఉద్యమంగా సాగిస్తామన్నారు. తాము ఏ పార్టీకి చెందనివారమని, ఉద్యమాన్ని ప్రజల ఉద్యమంగా ప్రారంభించామని, ఉద్యమాన్ని శాంతియుతంగా, దుర్వ్యవహారాలకు అవకాశం లేకుండా రాష్ట్ర శాసనశక్తులా కృషి చేస్తున్నామని, అయితే ఆ విధంగా ఎంత కాలం ఉంటుందో చెప్పడం కష్టమని అన్నారు ప్రజా ప్రతినిధులు ఇతర పార్టీ అభ్యర్థులు అధికారంలోనికి వస్తే ఎలా వ్యవహరిస్తారో చూడవలసి ఉందన్నారు.

బీహారులో కాంగ్రెసుగాని, జనతా గాని నెగ్గే అవకాశాలు లేవన్నారు ప్రజల ప్రతినిధులు ఎన్నికై, అధికారంలోకి వచ్చినప్పుడు, ప్రజల పరిస్థితిని మెరుగు పరిచేయడమే వారి లక్ష్యంగా ఉండాలన్నారు

ఇంటర్మీడియెట్ మూడేళ్ల కోర్సు : వచ్చే ఏటినుంచి అమలుకు ప్రభుత్వం ఆలోచన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 5 : ప్రస్తుత రెండేళ్ల ఇంటర్మీడియెట్ కోర్సును 1975—76వ సంవత్సరం నుంచి మూడేళ్ల కోర్సుగా మార్చాలని రాష్ట్రప్రభుత్వం ఆలోచిస్తున్నట్లు విద్యామంత్రి శ్రీ మండలి వెంకటకృష్ణారావు నేడు శాసనసభలో ప్రకటించారు.

ప్రశ్నోత్తరాల సమయంలో శ్రీ చికిటి పరశురామనాయుడు (ఎ.పి.పి.డి.) ప్రశ్నకు జవాబుగా మంత్రి యీ విషయం తెలిపారు.

మూడేళ్ల కోర్సులో కమర్షియల్ ప్రాక్టీస్ సెక్రెటేరియల్ కోర్సు, సాంకేతిక, వృత్తి పరమైన కోర్సులు ఉంటాయని మంత్రి చెప్పారు. ఈ చదువు పూర్తికాగానే ఉద్యోగం దొరకాలన్నదే ప్రభుత్వ ఉద్దేశ్యం అని ఆయన వివరించారు.

విద్యావిషయంలో ప్రభుత్వం తరచుగా జరుపుతున్న ప్రయోగాలవల్ల సభ్యులు చాలా ఆందోళనను వెలిబుచ్చారు. ఇది చాలా ప్రమాదకరమైన చర్య అని శ్రీ ఎ. శ్రీరాములు (పి.డి.) వ్యాఖ్యానించారు. ఎవరో ఒక ఐ. ఎ. ఎస్. అధికారికి ఉన్నట్టుండి ఏదో ఆలోచన తట్టగానే అలా చేసుకు పోవడం విద్యార్థులకు శ్రేయస్కరం కాదని ఆయన దుయ్యబట్టారు. ప్రతి విద్యా మంత్రి తన పేరు చిరస్థాయిగా ఉండాలని కొత్త ప్రయోగం చేయడం జరుగుతున్నదని శ్రీ ఎన్. శ్రీనివాసులురెడ్డి (ఎస్. డి. ఎస్.) అన్నారు. ఊరికనే మార్పుల వలన తలరిండ్రులలో అలజడి పెరుగుతుందనీ కనీసం పదిహేను ఏళ్లు ఏ మార్పూ చేయబోమని మంత్రి వాగ్దానం చేయాలనీ, లేనట్లయితే అంతా తుగ్లక్ రాజ్యంగా ఉంటుందనీ శ్రీ అనంత వెంకటరెడ్డి (కాం.) విమర్శించారు.

భిన్న రకాల కోర్సులన్నీ ఉంటే, త్వరగా ఉపాధి లభించడానికి వీలుంటుందనే ప్రభుత్వం ఈ ఆలోచన చేస్తున్నదని మంత్రి వివరం చేశారు. మూడేళ్ల కోర్సు కోసం అప్పుడే కొన్ని కళాశాలల ఎన్నిక కూడా లయిందని ఆయన చెప్పారు.

ఆంధ్రప్రదేశ్‌లో ఇంటర్మీడియెట్ కోర్సును తొమ్మిది ఇతర రాష్ట్రాలు గుర్తించడానికి నిరాకరించిన మాట నిజమేనా అని శ్రీ శ్రీరాములు ప్రశ్నించారు. అందువలన ఈ రాష్ట్రంలో ఇంటర్మీడియెట్ చదివిన వారికి ఇతర రాష్ట్రాలలో పై చదువులకు, ఉద్యోగాలకు యిబ్బందిగా ఉన్నట్లు మంత్రికి తెలుసునా అని ఆయన అడిగారు.

మంత్రి : చాలా రాష్ట్రాలు గుర్తించాయి, కొన్ని మాత్రం గుర్తించలేదు.

శ్రీ శ్రీరాములు : ఇది చాలా పట్టీపట్టనట్లుగా ఇస్తున్న సమాధానం. నాకు స్పష్టమైన సమాధానం కావాలి.

మంత్రి 29 విశ్వవిద్యాలయాలు ఈ కోర్సును గుర్తించాయనీ, వివరాలు కావాలంటే తెప్పించి ఇస్తామనీ అన్నారు.

పాలిటెక్నిక్‌లలో సాంకేతిక సంబంధమైన కోర్సులు కొన్ని ఉన్నాయనీ, అవి చదివిన విద్యార్థులకే ఉద్యోగాలు లేక బాధపడుతుంటే, కొత్త కోర్సుల వలన నిరుద్యోగులు మరింత పెరిగి, దేశంలో అరాచకం తప్పదని శ్రీ పంకా సత్యనారాయణ (కమ్యూ.) హెచ్చరించారు. ఇంటర్మీడియెట్ ముగించగానే దానంతట అదే ఉద్యోగం లభించేట్లు చూస్తున్నారా? అని ఆయన అడిగారు.

శ్రీ ఎన్. జైపాల్‌రెడ్డి (కాం.) దేశంలో 75కు పైగా విశ్వవిద్యాలయాలు ఉన్నట్లు మంత్రికి తెలుసునా అని ప్రశ్నించారు. ఆటువంటప్పుడు 29 విశ్వవిద్యాలయాలు ఈ కోర్సును గుర్తించి ఉంటే, అత్యధిక విశ్వవిద్యాలయాలు గుర్తించలేదన్నమాటే కదా అని కూడా అడిగారు.

గుర్తింపు ఇవ్వని విశ్వవిద్యాలయాలతో ఉత్తరప్రత్యుత్తరాలు రాష్ట్ర ప్రభుత్వం జరుపుతున్నదనీ, ఈ విశ్వవిద్యాలయాలు గుర్తించకపోయినందున ఇప్పుడు రాష్ట్ర ఎదుర్కొంటున్న యిబ్బంది ఏమీ లేదని కూడా శ్రీ కృష్ణారావు చెప్పారు.

శ్రీ జైపాల్ రెడ్డి : మంత్రిగారి అపుదాసీన్యం ఏమిటో నాకు అర్థంకావడంలేదు. అధికసంఖ్యాక విశ్వవిద్యాలయాలు కోర్సును గుర్తించకపోతే ప్రయోజనం ఏమిటి?

ఇంటర్మీడియెట్ మూడేళ్ల కోర్సుగా చేస్తే డిగ్రీ కోర్సు ఏమవుతుందన్న ఈ సభ్యుని ప్రశ్నకు, మరొక ప్రశ్నకు దానిని గురించి ఆలోచిస్తామని మంత్రి జవాబు ఇచ్చారు.

శ్రీ జైపాల్‌రెడ్డి : (అభ్యర్థంగా) తడుపరి డిగ్రీ కోర్సు గురించి ఆలోచించకుండా, ఇంటర్మీడియెట్ మూడేళ్ల కోర్సును పరిశీలించే ఈ మంత్రి యీ మంత్రి, ఇది అసలు ఎలా సాధ్య ?

"ఆలోచిస్తాను" అని మంత్రి తమ సమాధానం పునర్భరణ చేశారట.

కేంద్రంలోవలె రాష్ట్రానికి కూడా పారిశ్రామిక విధానం

—అసెంబ్లీలో శ్రీ నారాయణరెడ్డి సూచన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, మార్చి 5 : కేంద్రంవలె రాష్ట్ర ప్రభుత్వం కూడా పారిశ్రామిక విధానం రూపొందించుకోవాలని కాంగ్రెసు సభ్యుడు, శ్రీ ఎం. నారాయణరెడ్డి ఈ వేళ ఉదయం శాసన సభలో సూచించారు.

పరిశ్రమలు, గ్రామీణ, లఘు పరిశ్రమలు గనులు, ఖనిజ సంపద పద్దులపయి జరిగిన చర్చలో పాల్గొంటూ, పరిశ్రమల స్థాపనలో ప్రాధాన్యతలను నిర్ణయించటానికి, స్థలాలను ఎంపిక చేయటానికి యీ విధానంతోడ్పడగలదని ఆయన అన్నారు.

శ్రీమతి పతిమున్నిస్సాబేగం అధ్యక్షస్థానంలో ఉన్నారు.

శ్రీ నారాయణరెడ్డి తమ ప్రసంగం కొనసాగిస్తూ, 1956 నుండి ఇంతవరకు రాష్ట్రం పరిశ్రమలకు కేవలం రు 46 కోట్లుమాత్రం కేటాయించటంవల్ల ఎక్కువ ఫలితాలను ఆశించజాలమని పేర్కొన్నారు.

పరిశ్రమల మంత్రి సమర్పించిన వివరణ పత్రంలో పారిశ్రామిక పూర్వరంగం గురించి ప్రస్తావన లేనందుకు ఆయన విచారం వ్యక్తపరిచారు.

రాష్ట్రం వ్యవసాయికమైనది కాబట్టి, వ్యవసాయ ప్రతిపదికపై గల పరిశ్రమలను నెలకొల్పి వ్యవసాయ కార్మికులు, పట్టణాలకు వలస పోకుండా నిరోధించాలని ఆయన సూచించారు. సచివాలయంలో, సాంకేతిక నిపుణులను, డెప్టీ కార్యదర్శులు ఉపకార్యదర్శులుగా నియమిస్తే, వారి సలహాలు మంత్రులకు ప్రయోజనకరం కాగలవని శ్రీ నారాయణరెడ్డి వివరించారు.

శ్రీ జి.కోటయ్య(కాంగ్రెసు)మాట్లాడుతూ చేతివృత్తుల వారికి సహాయపడే గ్రామీణ పరిశ్రమలకు, కుటీర తక్కువ మొత్తాలు కేటాయించారని విమర్శించారు. చేతివృత్తి పరిశ్రమ అభివృద్ధిపట్ల ప్రభుత్వం చిత్తశుద్ధి చూపుతున్నదని ఆయన అన్నారు. చీరాల పేరాలు నిల్చువారు సూడాన్ నుండి దిగుమతి చేసుకొన్నవనీ, సౌత్‌ఇండియా మిల్స్‌కు తక్కువ ధరకే అమ్మివేశారనీ, ముఖ్యమంత్రి పరిశీలించి పైన పరిపాన ఇస్తామంటున్నారు. నాణ్యత, ఇది క్షుణ్ణ పరిపాలన క్రింద ఉంచి శ్రీ కోటయ్య ఆరోపించారు.

కుమారి కె. ఎం. కమల (కాంగ్రెసు) పరిశ్రమలు విరివిగా స్థాపించాలని అన్నారు.

శ్రీ ఎడ్ల గోపయ్య (కాంగ్రెసు) చర్మకారుల సహకార సంఘాలు పునరుద్ధరించాలనికోరారు. చేతివృత్తుల వారికి శిక్షణ పదుపాయాలు కల్పించాలని ఆయన చెప్పారు.

శ్రీ ఎస్. శ్రీనివాసులురెడ్డి (ఎస్. డి. ఎస్.) మాట్లాడుతూ, నెల్లూరు, ప్రకాశం జిల్లాలను పారిశ్రామికంగా వెనుకబడిన ప్రాంతాలుగా ప్రకటించటానికి కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించాలని విజ్ఞప్తి చేశారు. పరిశ్రమలకు లైసెన్సు ఇచ్చే విధానాన్ని సూక్ష్మీకరించాలని ఆయన చెప్పారు.

కాకినాడ రేవును అభివృద్ధి చేయకపోతే ఎరువుల కర్మాగారం రాదని ఆయన హెచ్చరించారు.

శ్రీ మసూద్‌అహ్మద్ (కాంగ్రెసు) నిరుద్యోగులు ఎక్కువగా ఉన్నందున, తగినన్ని స్వయం ఉపాధి కల్పన పథకాలు చేపట్టాలని సూచించారు.

శ్రీ పి. జనార్దనరావు (పి. ఎస్) రాష్ట్రం ప్రతి విషయానికీ కేంద్రంపైనే ఆధారపడుతున్నదని విమర్శించారు. రాష్ట్రంలో చర్మ, కాగితం, నూనె పరిశ్రమల స్థాపనకు గల అవకాశాలను వినియోగించుకోవాలని ఆయన చెప్పారు.

లైసెన్సులకుంభకోణం: నిందితులపై నేరారోపణలు

న్యూఢిల్లీ, మార్చి 5: దిగుమతి లైసెన్సుల కుంభకోణంలో నిందితులు శ్రీ తులీ మోహన్ రామ్ (ఎం. పి) మరి ఇద్దరిపైన నేరారోపణల దాఖలుకు ఏప్రిల్ 10 గడువు తేదీగా, సి. బి. ఐ. కేసుల ప్రత్యేక న్యాయమూర్తి శ్రీ ఒ. పి. సింగ్లా నేడు నిర్ణయించారు.

చీఫ్ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ శ్రీ టి. సి. వోబాయ్ ఉత్తర్వులపై ముగ్గురు నిందితులు తులీమోహన్‌రామ్, యోగీంద్రజా, గుర్బన్‌సింగ్‌లు నేడుకోర్టు ముందుహాజరైనారు. కోర్టుకోరిన విధంగా ఈ ముగ్గురు నిందితులు ఒక్కొక్కరు పదేసివేలరూపాయిలుకన్నా వ్యక్తిగత పూచీ పత్రాలు ఇచ్చారు. ఏప్రిల్ 10న కొత్త జామీనులు తీసుకోరావలసిందిగా శ్రీసింగ్లా నిందితులను ఆదేశించారు.

దేశంలో సంపూర్ణ విప్లవానికి చేయూత : ప్రజాస్వామిక పార్టీలకు వాజ్‌పేయి పిలుపు

న్యూఢిల్లీ, మార్చి 5 ఎంపూర్ణ పరివర్తనకు, సంపూర్ణ విప్లవానికి అనుకూలులైన నవారంతా పార్లమెంటులో సమిష్టి బ్లాక్‌ను ఏర్పాటు చేయుటకు వచ్చే ఎన్నికలలో ఉమ్మడిగా ప్రజలందరికీ సంబంధించిన "జనతా అభ్యర్థులను" నిలబెట్టటానికీ, దేశంలో ప్రత్యామ్నాయంగా బలీయమైన పోటీపక్షం ఏర్పాటుకు కలిసికట్టుగా కృషి చేయాలని, జనసంఘ నాయకుడు, శ్రీ అటల్‌బిహారీ వాజపేయీ, నేడు విజ్ఞప్తి చేశారు

తమ పార్టీ ప్రీసరీ సమావేశంలో దేశ రాజకీయ పరిస్థితిపై తీర్మానాన్ని శ్రీ వాజపేయి ప్రతిపాదిస్తూ, సంపూర్ణ ఎన్నికలకి జనసంఘం కట్టుబడి ఉండటకు కృతనిశ్చయం అయిందనీ, ప్రజాస్వామ్యంలోని జాతీయతలోనూ, సాంఘిక న్యాయంలోనూ, యీ మూడు ధ్యేయాలుగా గల వారంతా, యిదే విధంగా సంపూర్ణ పరివర్తనకు సిద్ధం రావాలని పిలుపు భవ్యటానికి కూడా తమ పార్టీ ముందుకు వచ్చినదనీ, దేశంలో ప్రజా ఉద్యమాలకి గట్టి పూతం యివ్వవలసిన అగత్యం ఏర్పడటమే, జనసంఘం యీ వైఖరి అవలంబించుటకు కారణమనీ, శ్రీ వాజపేయీ పేర్కొన్నారు.

ప్రజా ఉద్యమానికి గట్టి పూతం యివ్వటం ఎందుకు అవసరం అయిందనే దానికి కారణాన్ని ఆయన వివరిస్తూ, దేశం అతి వేగంగా అధికార ప్రాబల్యం చలాయించి అణచివేసే విధానం వైపు పరలుతున్నదని ఆయన చెప్పారు. జయప్రకాశ్ ఉద్యమం ప్రజల్లో నిరుత్సాహాన్నీ, హాయ్యాన్నీ తొలగించివేసిందని కూడా ఆయన అన్నారు.

దేశం అధికార ప్రాబల్యంతో అణచివేయబడే మార్గంలో పడిపోతున్నదని తాము చెప్పినదానికి ఉదాహరణముగా, ఒక్కరి హస్తంలో అధికారం కేంద్రీకృతం అయిపుండటం, ప్రతిపక్షాలు పట్ల అనుమానం, పత్రికల నిర్వహణలో పత్రికలు పని చేయటంలో జోక్యం కల్పించుకోటం, పురపాలక సంఘాలలో, న్యాయ స్థానాల వ్యవహారంలో జోక్యం చేసుకోటం, అకారణంగా అత్యవసర పరిస్థితులు పొడిగించటం, "మీసా" పట్టాన్ని రాజకీయ ప్రత్యర్థులపై దుర్వినియోగం చేయటం ఇవన్నీ ఉదాహరణగా ఆయన పేర్కొన్నారు.

బంగ్లాదేశ్ పాక్‌లలో పరిణామాలు కూడా భారతీయ ప్రజాస్వామ్యం భవిష్యత్తును గురించి సందేహాలను కల్గించే తీరులో ఉంటున్నవని అన్నారు.

జె. పి. ఉద్యమాన్నిగురించి ప్రస్తావిస్తూ, ప్రస్తుత ప్రభుత్వాన్ని పడగొట్టడం మాత్రమే దాని ఆశయం కాదనీ, సాంఘిక వ్యవస్థలో మౌలికమైన మార్పు తీసుకొనిరావటం కూడా ఉద్యమాశ్యయం అనీ శ్రీ వాజపేయీ అన్నారు.

కొందరు ప్రతిపక్ష సభ్యులు, పార్లమెంటులోనుంచి తొలగించివేయాలని లభికార పక్షం నిర్ణయించిందని ఆయన అలోచిస్తూ, యీ విషయంతో, ప్రతిపక్షం గట్టి ప్రతిఘటన జరుపగలదని ప్రధానిని ఆయన హెచ్చరించారు.

సి. పి. ఐ. పై ధారియా ఆరోపణలు: రాజేశ్వరరావు ఖండన

న్యూఢిల్లీ, మార్చి 5 : కాంగ్రెసులో చీలిక తీసుకు రావడానికి సి. పి. ఐ. ప్రయత్నిస్తూ ఆ పిందను ఆయప్రకాశ్‌నారాయణపై వేసిందని శ్రీ మోహన్‌ధారియా చేసిన ఆరోపణను సి. పి. ఐ. ప్రధాన కార్యదర్శి శ్రీ చండ్రరాజేశ్వరరావు ఖండిస్తూ, నేడిక్కడ ఒక ప్రకటన చేశారు.

కాంగ్రెసును చీలదీయడానికి జయప్రకాశ్ నారాయణ, ఆయన వెనుక వున్న శక్తులు పని చేస్తున్నవని ఇప్పుడు స్పష్టమైపోయిందని ఆయన అన్నారు.

తన మిత్రులు కాంగ్రెసులో వుంటూనే తన తరపున పని చేయవలసిందిగా జె. పి. కోరడమే గాక ప్రధానమంత్రి నియంతృత్వం నుంచి కాంగ్రెసును కాపాడవలసిందిగా కాంగ్రెసు నాయకులకు బహిరంగంగానే విజ్ఞప్తి చేశారని శ్రీ రాజేశ్వరరావు తమ ప్రకటనలో పేర్కొన్నారు.

75-76 లో రాష్ట్ర ప్రణాళిక పెట్టుబడి రు 158 కోట్లు

న్యూఢిల్లీ, మార్చి 5 : 1975—76వ సంవత్సరానికి రాష్ట్ర ప్రణాళికల పెట్టుబడులు (కేంద్ర సహాయం సహా) రు. 2665 కోట్లుగా ప్రణాళికా సంఘం నిర్ణయించింది. ఇది 21 రాష్ట్రాల 74—75 పెట్టుబడి కన్నా రు. 550 కోట్లు హెచ్చు. 75—76లో కేంద్రం, రాష్ట్రాల కేంద్రపాలిత ప్రాంతాల పెట్టుబడి రు. 5960 కోట్లుగా ప్రణాళికాసంఘంనిశ్చయించింది. దీనిలో కేంద్రరంగం వాటా రు. 3154 కోట్లు. ఈ మొత్తంలో బడ్జెట్ కేటాయింపు రు. 2558 కోట్లు, బడ్జెట్‌లో నిమిత్తము లేకుండా ఉన్న వనరులు రు. 596 కోట్లు చేరి ఉంది.

75—76లో కేంద్రపాలిత ప్రాంతాల మొత్తం పెట్టుబడి రు. 96 కోట్లు, 74—75లో ఈ మొత్తం రు. 88.30 కోట్లు.

రాష్ట్రాలకు కేంద్రం యిచ్చే సహాయం నిరుటిమాదిరిగానే ఉంది. మిగిలిన రాష్ట్రాల 75—76 వార్షిక ప్రణాళిక పెట్టుబడులు ఈ విధంగా ఉన్నాయి.

ఆంధ్రప్రదేశ్ రు. 157.780 కోట్లు (74—75లో రు. 127.39 కోట్లు) బిహార్ రు. 189.10 (రు. 168.98) కోట్లు, కర్నాటక రు. 139 (110.75) కోట్లు, కేరళ రు. 90 (73.89) కోట్లు. మహారాష్ట్ర రు. 350 (275.64) కోట్లు, యు. పి. రు. 388 (255.19) కోట్లు, తమిళనాడు రు. 142.59 (రు. 112.00) కోట్లు, పశ్చిమబెంగాల్ రు. 170 (147.87) కోట్లు.

"ఘాటికి బీడీ లేనోయ్ బ్రదర్!" "ఈమాట బడ్జెట్ ముందు గట్టిగా అన్నావ్ కాదు వాటిమీద కూడా పన్ను వేసే సుందురు ;"

డిగ్రీలతో నిమిత్తంలేకుండా కేంద్ర ఉద్యోగాలు

న్యూఢిల్లీ, మార్చి 5 : ప్రభుత్వ ఉద్యోగాలకు విశ్వవిద్యాలయాల డిగ్రీలతో నిమిత్తం లేకుండా చేసే విషయాన్ని ప్రభుత్వం పరిశీలిస్తున్నదని చేరు రాజ్యసభలో విద్యా మంత్రి ప్రొఫెసర్ నూరుల్ హసన్ చెప్పారు.

సర్‌సిల్క్ కర్మాగారంపై దర్యాప్తు సంఘం నివేదిక

— ప్రభుత్వం పరిశీలన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 5: సర్‌సిల్క్ వస్త్ర కర్మాగారం వ్యవహారాలపై నూరిన దర్యాప్తు జరిపిన విచారణ సంఘం కొన్ని సిఫారసులతో ప్రభుత్వానికి నివేదిక సమర్పించినదనీ, రాష్ట్ర ప్రభుత్వం దాటిని ఎవరంగా పరిశీలిస్తున్నదనీ పరిశ్రమల శాఖమంత్రి శ్రీ పి. జనారెడ్డి నేడు శాసన సభలో చెప్పారు.

పరిశీలన పూర్తి చేసి నిర్ణయం తైసాగానే కర్మాగారం విషయంలో తగు చర్యలు ప్రభుత్వం తీసుకోగలదని అయిన, శ్రీ పి. ఆర్. పట్టిస్క్, శ్రీ పంగా సత్యనారాయణ ప్రభృతుల కమ్యూనిస్టు సభ్యుల స్వల్ప వ్యవధి ప్రశ్నలకు జవాబుగా ప్రభుత్వోద్యోగాల సమర్పణలో ప్రకటించారు.

(మిగతా 2 వ పేజీలో)

నిర్యాణము

మా తాయమ్మగారైన శ్రీమతి పట్టికూటి సూరమ్మగారు తేది 27—2—1975 గురువారం రాత్రి గం. 8—45 నిలకు పరమపదించినది.

పెద్దపిల్ల తేది 9—3—75 ఆదివారం... తూర్పు గోదావరిజిల్లా, రాజమండ్రిపురం తాలూకా, పులిగుర్త గ్రామంలో వారి స్వగృహమందు జరుగుచున్నది. గమనించగలరు.

ఇట్లు,
పట్టికూటి కృష్ణమూర్తి, (మనుమడు)

కుమార్తెలు: శ్రీమతి పైట్ల అమ్మి, పైట్ల లక్ష్మీకాంతం
దాసరి రామలక్ష్మి.

రైల్వే వాగన్‌ల దోపిడీదార్లకు. బీహార్ మంత్రికి. ఎం. పి. లకు సంబంధం: లోక్‌సభలో ప్రతిపక్ష సభ్యుల ఆరోపణ

న్యూఢిల్లీ, మార్చి 5 : మరో కుంభకోణాన్ని గురించి నేడు లోక్‌సభలో ప్రతిపక్ష సభ్యులు ప్రస్తావించారు. రైల్వే వాగన్‌లను బ్రద్దలు కొట్టే వారికి, ఒక బీహార్ మంత్రి సహా కొంత మంది రాజకీయ నాయకులకు, సీనియర్‌పోలీసు అధికారులకు సంబంధం ఉన్నట్లు ప్రతిపక్ష సభ్యులు ఆరోపించారు.

బీహార్‌లో రోడెర్మా వద్ద రైల్వే ఆస్తి దొంగతనం సందర్భంగా అరెస్టు కాబడిన ముగ్గురు రైల్వేభద్రతా దళం వ్యక్తులకు, రాజకీయ నాయకులకు సంబంధం ఉన్నదని కనుగొనబడినట్లు వచ్చిన వార్తలపై సావధాన తీర్మానాన్ని లోక్‌సభలో ప్రతిపాదించినప్పుడు పై విషయం ప్రస్తావనకు వచ్చింది.

సోషలిస్టు సభ్యుడు శ్రీ మధులిమాయ మాట్లాడుతూ, ఇద్దరు కాంగ్రెసు పార్లమెంటు సభ్యులకు ఒక బీహార్ మంత్రికి, ఒక డిప్యూటీ పోలీస్ ఇన్‌స్పెక్టర్ జనరల్‌కు సంబంధం ఉన్నదని ఆరోపించారు. వీరుకాక కమ్యూనిస్టు పార్లమెంటు సభ్యుడు శ్రీ చంద్రశేఖర్ సింగ్‌కు కూడా సంబంధం ఉన్నదనీ, ఈయన పై పి. పి. ఐ. యిదివరకే చర్య తీసుకున్నదనీ చెప్పారు.

రైల్వే ఉద్యోగుల సమ్మె జరిగినప్పుడు గయ—గోమో సెక్షన్‌లో దొంగతనాలు జరిగాయని రైల్వేశాఖ సహాయమంత్రి చెప్పిన విషయాన్ని కాంగ్రెసు సభ్యుడు శ్రీ వి. పి. సాథే ప్రస్తావించి, దొంగతనాలు, సమ్మెనిధికి సోషలిస్టు నాయకుడు శ్రీ జార్జి ఫెర్నాండెజుకు మధ్యగల సంబంధాలను కనుగొనేందుకు దర్యాప్తు సాగించాలని కోరారు.

రైల్వేశాఖ సహాయమంత్రి శ్రీ ఖులేషి మాట్లాడుతూ దర్యాప్తులో తెలిసిన వివరాలను సభవారికి తెలియ చేయగలమని హామీ ఇస్తూ, ఇటీవల జరిగిన అరెస్టులకు రాజకీయాలు అంటగట్టవద్దని ప్రతిపక్షసభ్యులను కోరారు.

హైదరాబాద్‌లో ముగ్గురు రైల్వే భద్రతాదళం వ్యక్తులపైన, ఇతరచోట్ల మరికొందరిపై దాడులు చేయడాన్ని శ్రీ ఖులేషి ప్రస్తావించి, అసమానతల బదిలీకి సంబంధించి శ్రీ చంద్రదణ్ఠిర్‌సింగ్‌కు, మాజీ రైల్వేమంత్రి ఎల్. ఎన్. మిశ్రాకు మధ్య కొన్ని ఉత్తరప్రత్యుత్తరాలు జరిగినట్లు అంగీకరించారు. అయితే ఇంత వరకు లభ్యమైన సమాచారాన్ని బట్టి వాగన్ దోపిడీదార్లకు, రాజకీయవాదులకు మధ్య సంబంధాలు ఉన్నట్లు చెప్పడం సమంజసం కాదన్నారు.

ఈ దొంగతనాలపై సి. బి. ఐ దర్యాప్తు జరిపించాలని శ్రీ బి. ఎ. నాయక్ (కాం) శ్రీ మధులిమాయే చేసిన సూచనను మంత్రి నిరాకరిస్తూ, ఈ దశలో ఈ అవసరం లేదన్నారు.

—:o:—

ఢిల్లీకి రష్యా ప్రతినిధి వర్గం

న్యూఢిల్లీ, మార్చి 5 : పదిమందిసభ్యులతో కూడిన సోవియెట్ పార్లమెంటరీ ప్రతినిధివర్గం ఇక్కడికి యీ నెల 8న వస్తుంది. వీరు మనదేశంలో వారం రోజులు పర్యటిస్తారు. సుప్రీం సోవియెట్ అధ్యక్షుడు శ్రీ ఎ. డి. షితికోవ్ ఈ ప్రతినిధివర్గానికి నాయకత్వం వహిస్తారు. వీరు ఆగ్రా, చండీఘర్, బొంబాయి, బెంగుళూరులలో పర్యటిస్తారు.

చెరకు ధర: అసెంబ్లీ ప్రస్తుత సమావేశంలోనే బిల్లు

— రైతులకు ముఖ్యమంత్రి హామీ

హైదరాబాదు, మార్చి 5 : చెరకు ధర గురించి ప్రభుత్వం తైకొన్న నిర్ణయాన్ని రాష్ట్రంలో మినహాయింపు లేకుండా అన్ని చక్కెర కర్మాగారాలు అమలు చేయాలని విధించే బిల్లును అసెంబ్లీ ప్

విల్లు నోటీసు

వల్లిను గోదావరిజిల్లా చింతలపూడి సబు డిస్ట్రిక్టులోని బొర్రంపాలెం గ్రామకాపుర స్తుడు దాకి పుల్లయ్యగారి కుమార్తె వెంకట రత్నం తన తదనంతరము తనకు పుండుకున్న యావత్తు చరస్థిరాస్తులను తన భార్యఅయిన కాకి శీతారత్నంకు సంపూర్ణ హక్కులతోచెందు లాగువసముస్తూ తన జీవితానంతరము తాను లోకులకు యివ్వవలసిన రుణములను సదరు శీతారత్నం తీర్చుటకున్ను లోకుల నుండితనకు రావలసిన బాకీలను తన తదనంతరం తనభార్య అయిన సదరు శీతారత్నం వసూలు చేసుకొను టకున్ను మొదలైన యే రాబట్టుల తో 25—10—74 తేదీన వక ఏలునామాను వ్రాయించి రిజిష్టరు చేయుకుంటనే బొర్రం పాలెం గ్రామంలో 18—11—1974 తేదిన చనిపోయినాడు అని చెప్పుచు సదరు వెంకటరత్నం వ్రాసియిచ్చినట్లు చెప్పబడేసదరు ఏలునామాను తన భార్య శీతారత్నం చింతల పూడి సబు రిజిస్ట్రారు ఆఫీసు లో 25—2—1975 తేదీన దాఖలు చేసినది. సదరు ఏలునామా ఉత్పత్తి విషయమై చింతలపూడి సబు రిజిస్ట్రారు ఆఫీసులో 25—3—1975 తేదీన ఏగలు 10—30 గంటలకు విచారణ జరుపబడును. కనుకసదరు ఏలునామా ఉత్పత్తిని గురించి ఆక్షేపించు కక్షి దారులు తమకు గల సాక్షిసాధనములతోస్వయ ముగానాగాని తన అధికారము పొందిన వకీలు ద్వారాగాని సదరు ఆఫీసులో హాజరు అయితమకు గల ఆక్షేపణలను తెలుపుకొనవచ్చును. పొక్కు లకు సమనులు చేయించుకొనదలచిన వారు వాయిదాకు 10 దినములు ముందుగా సదరు ఆఫీసులో హాజరు అయి సమనులు చేయించు కొనవచ్చును.

చింతలపూడి, తి26.2.1975 } [బి. ఏ. కుమార్] సబు రిజిస్ట్రారు.

లాబరీలు

ఉగాది బంపర్లు:—రాజస్థాన్ 10 లక్షలు (6) కర్నాటక 5 లక్షలు (5) భాగ్యలక్ష్మి మరియుఅన్నిరాష్ట్రములటిక్కెట్లు మావద్ద టోకుగాను, చిల్లరగాను దొరుకును. పోస్టేజి ఉచితం (10 టిక్కెట్లకు) ఎం.వో.చేయండి.

K. C. Book Depot, Bhimavaram-534201.

ప్రకటన

శ్రీ విజయబాలంటిక మూవీస్ వారు నిర్మించు తెలుగుచిత్రమునకు నటులు,నటీమణులు, బాల బాలికలు కావలెను. వివరములు తెలుసుకొనుటకు 25పైస్టాంపులోబ్లంలు కవరును క్రింద్రిరిరు నామామవంపవలెను. మీ చిరునామా, మా చిరు నామా అంగ్లములోవ్రాయవలెను. నిర్మాత ఎం. గణపతి, శ్రీవిజయ బాలంబికమూవీస్, నెం. 6 కరినగర్ స్ట్రీట్, మద్రాసు—600026.

పాలసీ పోయినది

లైఫ్ ఇన్సూరెన్సు కార్పొరేషన్ ఆఫ్ ఇండియా మచిలీపట్నం డివిజనల్ ఆఫీసు

శ్రీ యక్కల గోపాలకృష్ణమూర్తిగారి జీవి తముపై మచిలీపట్నం డివిజనల్ ఆఫీసు జారీ చేసిన నెం. 36398408 మరియు 36430272 పాలసీలు పోయినట్లు నోటీసు వచ్చినందున ఈ తేదీ నుండి ఒక నెల లోగా మాకు ఎట్టి ఆక్షేపణలు రానిచో డూప్లికేటు పాలసీని జారీ చేయగలము.

ఎస్. టి. రాజు, సీనియర్ డివిజనల్ మేనేజరు, మచిలీపట్నం, తేది 5—3—75.

రేడియో మెకానిజం

ట్రాన్సిస్టర్ AC, AC/L Cరేడియోల ఎసెంబ్లింగ్, రిపేరింగ్ నేర్చుకొనుటకు పుస్తకాలు రు.17, సిసి మొ. అప్లికేషన్లు రు.9.50, మరియు 6 నెలలు పోస్టల్ ట్యూషన్ తెలుగులో గలవు. వివరములకు : సుభాష్ రేడియో హౌస్, నకిరేకల్, నల్లగొండ జిల్లా ఎ. పి.

పోయినది

సర్వీసు రిజిష్టరు పోయినది తేది 17—6—74న తిరుమల ఎక్స్ ప్రెస్‌లో తెనాలి రైల్వే స్టేషను (ప్రాంతములో నా సర్వీసు రిజిష్టరు (2 వాల్యూములు)కిట్టు వాచి, 5 జతల బట్టలు, లఘేజు సంబంధిం చిన కాగితములు గల సర్టిఫికేట్లు పోయినది. దొరికినవారు అందజేసినయెడలతగిన బహుమతి యివ్వగలవాడను. బి. రాధాకృష్ణమూర్తి, యు.డి.క్లర్కు, అగ్రికల్చరల్ రీసెర్చి స్టేషను, తెనాలి, గుంటూరు జిల్లా.

ఏజెంట్లు కావలెను

ఈ క్రింది పూళ్ళలో ఆంధ్రపత్రికి దిన పత్రిక, సచిత్రవారపత్రిక మరియు బాలభారతులను వారి స్వంత బాధ్యతపై విక్రయించుటకు న్యూస్ వెండర్లు కావలెను.

ఊరు	జిల్లా
బోధన్	— నిజామాబాద్
వర్ని	— ,,
రుద్రూరు	— ,,

మేనేజర్. ఆంధ్రపత్రిక

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

పశు సంవర్ధక శాఖ

పశువుల వేలం నోటీసు

మచారు 30 ముర్రా, సంకరజాతి, హోల్స్టీయన్, షిరిషియన్, జెర్సి పాడి ఆవులు పడ్డలు దూడలు (ఆడవి— మగవి) ప్రభుత్వ డైరీ ఫారం విశాఖపట్నం ఆవరణలో తేదీ 24.3.75 సోమవారం ఉదయము 8 గంటల నుండి బహిరంగముగా వేలం వేయబడును.

వేలంలో పాల్గొను వారు రు. 200 (రెండు వందల రూపాయలు) ధరావత్తు చెల్లించవలయును. పూర్తి వివరములకు డైరీఫారం సూపరింటెండెంటు వారి కార్యాలయమునుండి తెలుసుకొనవచ్చును.

[సం.] సి. గాంధీదాస్, సూపరింటెండెంటు, ప్రభుత్వ డైరీఫారం, విశాఖపట్నం.

DIPR & T. 299/Advt. 75

ది గుంటూరు కోఆపరేటివ్ అర్బన్ బ్యాంకు లిమిటెడ్

3వ లైను, బాడీపేట, గుంటూరు—2

ప్రకటన

ది గుంటూరు కోఆపరేటివ్ అర్బన్‌బ్యాంకు యొక్క మాజీ గుమస్తా శ్రీ వేమూరి సుబ్బా రావు మీద మోపబడిన అభియోగములన్నియు (Charges) పూర్తిగా బుజువుం దనందున బ్యాంకు యొక్క పాలక వర్గము 29.1.1975తేదీన జరిపిన సమావేశములో 2 వ తీర్మానము ప్రకారము సదరు శ్రీవేమూరి సుబ్బారావును నస్పెన్షన్‌లో వుంచిన తేది లగాయతు అనగా తేది 31.8.74 నుండి ఉద్యోగము నుంచి బర్తరఫ్ చేయుచూ తీర్మా నించడమైనది. శ్రీ వేమూరి సుబ్బారావుకి యిందుకు సంబంధించిన వారికందరికి తెలియ పరచడమైనది.

పాలకవర్గము వారి ఆజ్ఞమేరకు

కె. యల్.నరసింహారావు, సెక్రటరి.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

పి డబ్ల్యు. డి. (ఆర్ & బి) డిపార్టుమెంటు, నరసరావుపేట

వార్షిక మెయిన్‌టెనెన్సు పనులకుగాను

చిట్ టెండరు నోటీసు

1975—76 సంవత్సరమునకుగుంటూరు జిల్లా నరసరావుపేట డివిజనుకు చెందిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము రోడ్లకు మెయిం టనెన్సు పనులకు సీలు వేసిన టెండర్లు తేది 10—4—75 మధ్యాహ్నము 3.00 గంటల వరకు ఎగ్జిక్యూటివ్ ఇంజినీరు పి.డబ్ల్యు.డి (ఆర్ & బి) నరసరావుపేట వారిచే తీసుకొన బడును. సదరు టెండర్లు అదే రోజు సాయం త్రము 3.10 గంటలకు తెరువబడును.

టెండరు డాక్యుమెంట్లు ఆఫీసు పనిచేయు కాలములో తేది 31.3.75 నుండి 5.4.75 వరకు క్రొత్తరూలు ప్రకారము పిడబ్ల్యుడీలో రిజిస్టర్డు అయిన కంట్రాక్టుదారులకు ఇవ్వ బడును. దరఖాస్తులు తేది 29.3.75వరకు స్వీకరించబడును. రొఖముగా రు. 15.75 సేల్సు టాక్సు సహ హెడ్ ఆఫ్ అకవుంటు "882 పి. డబ్ల్యు. III O. R, to ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు పి.డబ్ల్యు.డి(ఆర్. & బి) నరసరావుపేట ఖాతాకు జమ అగునట్లు చెల్లించి, ట్రెషరీ చలాను దరఖాస్తుతోపాటు జతపర్చి సమర్పించవలెను.

ది డివిజన్ ఆఫీసులోగాని సబ్ డివిజన్ ఆఫీసులోగాని నరసరావుపేట డివిజను సెక్షన్ ఆఫీసులో గాని పనియొక్క వివరములు, ఎర్నెస్టు మనీ డిపాజిట్టు సొమ్ము మరియు ఇతర వివరములు తెలుసుకొనవచ్చును.

ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్, పి.డబ్ల్యు.డి (ఆర్. అండ్ బి.) నరసరావుపేట

DIPR&T. 297/Advt./75

జయప్రకాశ్ భద్రతకు ప్రభుత్వాల వ్యయం: లోక్‌సభలో వివరణ

న్యూఢిల్లీ, మార్చి 5 : శ్రీ జయప్రకాశ్ నారాయణ్ కోసం ఆయా ప్రాంతాల స్థానిక పరిస్థితులను దృష్టి లో పెట్టుకుని భద్రతా ఏర్పాట్లు చేయవలసిందిగా, రాష్ట్రప్రభుత్వా లను ఆదేశించటం జరిగిందని నేడు లోక్ సభలో దేశ వ్యవహారాల శాఖ ఉపమంత్రి శ్రీ ఎస్. కె. మెహిసిన్ వ్రాతమూలక మైన ఒక సమాధానంలో తెలియజేశారు.

శ్రీ జయప్రకాశ్‌నారాయణ్ పర్యటన సందర్భంగా, పంజాబ్, హర్యానా, ప్రభు త్వాలు భద్రతా ఏర్పాట్ల నిమిత్తం రు. 4,599 లను ఖర్చును భరించవలసి వచ్చిం దని, ఆయన చెప్పారు. కేంద్రప్రభుత్వంగాని, ఆంధ్రప్రదేశ్, అస్సాం, హిమాచల్‌ప్రదేశ్, అస్సాం, హిమాచల్‌ప్రదేశ్, జమ్ము, కాశ్మీర్, కర్నాటక, కేరళ, మణిపూర్, మేఘాలయ, ఒరిస్సా, (వేరుగ రాష్ట్రప్రభుత్వాలు గానీ, ఇందు నిమిత్తం ఎట్టి ఖర్చును చేసి ఉండ లేదు. ఇతర రాష్ట్ర ప్రభుత్వాల విష యమై సమాచారం సేకరించబడుతున్నది.

ప్రత్తికి గిట్టుబాటు ధరలు: వై. వి. కృష్ణారావు విజ్ఞప్తి

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 5 : వివిధ రకాల ప్రత్తికి గిట్టుబాటైన ధరలు నిర నుంచ బడేట్యు ప్రత్తి వ్యవహారాల సంస్థ వెంటనే మార్కెట్‌లో కొనుగోలు జరిపేట్లు చూడా లని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం అధ్యక్షుడు శ్రీ వై. వి. కృష్ణారావు రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేశారు.

ఆయన తమ ప్రకటనలో రిజర్వుబ్యాంకు విధించిన పరపతి స్తంభనను సడలించాలని కూడా కోరారు.

కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ఆర్థిక విధానంవల్ల రాష్ట్రంలో ప్రత్తి పండించే రైతులు తీవ్ర సంక్షోభాన్ని ఎదు ర్కొంటున్నారని పాడుగుపింజ ప్రత్తి సాగును ప్రోత్సహించే విధానాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు హటాత్తుగా మార్చుకున్నాయని ఆయన విమర్శించారు.

రాష్ట్ర ప్రత్తి ఉత్పత్తిదారుల సంఘం పిలుపుపై ఈనెల 10 వ జిల్లా, తాలూకా కార్యాలయాల ఎదుట జరిగే 'ధరణ'లలో రైతులు పాల్గొనాలని శ్రీ కృష్ణారావు విజ్ఞప్తి చేశారు.

సర్‌సిల్క్ వ్యవహారం

(1 వ పేజీ తరువాయి)

టించారు.

ప్రభుత్వంలో ఉన్నత స్థాయి సమావేశం ఒకటి త్వరలోనే తాము ఏర్పాటు చేయబో తున్నామని, ప్రభుత్వం ఈ కర్మాగారం విషయమై భవిష్యత్తులో అనుసరించవల సిన పంథాను గూర్చి ఆ సమావేశంలో నిర్ణ యించగలమని కూడా ఆయన పేర్కొన్నారు.

ఈ కర్మాగార వ్యవహారాలను కట్టు దిట్టంగా తన నియంత్రణలో వుంచడం ప్రభుత్వ లక్ష్యమని మంత్రి స్పష్టీకరించారు.

దర్యాప్తు సంఘం సిఫారసులను మంత్రి చేత సభకు వెల్లడి చేయించాలని ఉభయ పక్షాల సభ్యులు విఫల యత్నం చేశారు.

సభ్యుల కోర్కెను మంత్రి తిరస్కరిస్తూ, ప్రస్తుత తరుణంలో సిఫారసులను ప్రజా శ్రేయస్సు దృష్ట్యా బహిర్గతం చేయడం ఉచితం కాదని వాదించారు. ఈ కర్మాగారంలో చాలా ప్రజా ధనం వున్నదని ఆ డబ్బుకు దెబ్బతగుల కుండా కాపాడాలంటే దర్యాప్తు సంఘ నివే దిక బయట పెట్టడం మంచిది కాదని శ్రీ బసిరెడ్డి స్పష్టం చేశారు. అయితే ప్రభుత్వ నిర్ణయానంతరం తామే అతిత్వరలో సభకు నివేదికను తెలుపుతామని మంత్రి ఆయన హామీ యిచ్చారు.

మన పొరుగ ఎటువంటిదో తెలిసినదే గనుక నేరస్థులు సిఫారసులను ఎలాగో అలాగు అవుడే తెలుసుకుని వుంటారని, అందువల్ల వాటిని దాచిపెట్టి లాభం ఏమిటని శ్రీ ఎస్.జైపాల్ రెడ్డి (కాం) వ్యంగ్యంగా ప్రశ్నించారు.

మంత్రి: నేరస్థులు అనబడే వారెవరికీ సిఫారసులు తెలియవు. ముందు ముందుకూడా ప్రభుత్వమే వెల్లడి చేసేవరకు, అవి బయట పడవని నేను సభకు హామీ యిస్తున్నాను.

సిఫారసులను సభకు తెలియజేయాలని సభ్యులు పట్టుపట్టినప్పుడు, ప్రస్తుత సమా వేశంలోగానే నివేదికను సభకు సమర్పిస్తామని కూడా శ్రీ బసిరెడ్డి వాగ్దానం చేశారు.

ఈ లోగా కర్మాగార యాజమాన్యం కర్మా గారం ఆస్తులను యంత్రాలను అక్కడి నుంచి తరలించే ప్రమాదం వున్నదని శ్రీ మందపాటి నాగిరెడ్డి, శ్రీ పంకసత్యనారాయణ (కమ్యూ), శ్రీ ఎ. శ్రీరాములు (పి. డి.) భయాన్ని వెలిబుచ్చారు. లెక్కలు కూడా తల క్రిందులు చేస్తారేమోనని సంశయాన్ని కూడా వారు వ్యక్తపరచారు.

ఆటువంటి వేమీ జరుగకుండా చూడ మని తాము పరిశ్రమల డైరెక్టరుకు ముందే ఆదేశాలు ఇచ్చామని మంత్రి తెలియజేశారు.

దర్యాప్తు సంఘం ఈ కర్మాగారాన్ని ప్రభుత్వం చేపట్టాలని సిఫారసు చేసినదని అది ఎప్పుడు జరుగుతుందని శ్రీ ఎంకా (కాం) ప్రశ్నించారు. యాజమాన్యం పైన కోర్టులో నేరారోపణలు చేయబోతున్నారా అని శ్రీ ఎం. నారాయణరెడ్డి (కాం) తెలుసుకొన గోరారు.

సిఫారసులను తాను చాలా వివరంగా పరి శీలన చేశామనీ, ఉన్నతస్థాయి సమావేశానికి ముఖ్యమంత్రి కూడా హాజరవుతారనీ, ఆ సమావేశంలోనే ఇందు గురించి నిజా ముందుకు పోవాలో నిర్ణయించగలమని మంత్రి వివరిం చారు.

బియ్యం సేకరణ తగ్గుదల

న్యూఢిల్లీ, మార్చి 5 : గత సంవత్సరం కాలంతో పోల్చిచూస్తే ఈ సంవత్సరం ఖరీఫ్ సంటకాలంలో బియ్యం సేకరణ మాడుగుల్లం టున్నట్లు, రుణదాతలు నాలుగు లక్షల టన్నులు తక్కువగా జరిగింది.

ఒరిస్సా, మధ్య ప్రదేశ్, గుజరాత్‌లలో ధాన్యం ఏట దెబ్బతిందని సేకరణ తగ్గుదలకు రుణి ఒక కారణమని వ్యవసాయశాఖ సహాయ మంత్రి శ్రీ ఎ. పి. ఎండే లోక్‌సభలో చెప్పారు.

లోగడకంటే ఈ సంవత్సరం సేకరణ ఆలస్యంగా జరిగిందన్నారు. ఖరీఫ్ సంట మహారూపు దేశం అంతటాఆలస్యంగా జరిగిం దన్నారు.

—:o:—

మహాశివరాత్రికి సెలవు : రాష్ట్ర ప్రభుత్వం ప్రకటన

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 5 : మహాశివరాత్రి సందర్భంగా ఈనెల 11 వ తేదీన జంటనగరా లలో అన్ని దుకాణాలకు, సంస్థలకు సెలవు దినంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. ఈ సెలవురోజుకు వేతనం చెల్లించాలని ప్రభుత్వం తన ప్రకటనలో తెలియజేసింది.

ధారియా ప్రసంగం

(1 వ పేజీ తరువాయి)

వినియోగించాలని కూడా ధారియా చెప్పారు.

గత ఫిబ్రవరి 11వ తేదీన ప్రధాన మంత్రిని కలుసుకోవడానికి తాను ప్రయత్నించానని, అది సాధ్యం కానందువల్ల ఫిబ్రవరి 26వ తేదీన ఆమెకు లేఖ వ్రాశానని తన అభిప్రాయా లను ఆ లేఖలో విశదీకరించానని ఆయనతెలి పారు.

ప్రజాస్వామ్య వ్యవస్థలో, ప్రభుత్వం కొన్ని నైతిక విలువలను పాటిస్తూ, ప్రజల సమ స్యలపట్ల, కోర్కెలపట్ల బాధ్యత వహించవలసి ఉన్నదన్నారు.

ప్రజలలో కలిగిన అనుమానాల పట్ల పెడసరంగా వ్యవహరించడం సులభమే కాని, వాటిని అలక్ష్యం చేయడం మాత్రంప్రమా దకరమని ధారియా హెచ్చరించారు.

ఈ అవగాహనతో తాను అనేక సందర్భా లలో ప్రజలలో కలిగిన అనుమానాలను గురించి బహిరంగంగా చెబుతూ వచ్చానని, కాని అస మ్మతి తెలిపే వారి నోరు నొక్కి వేయడానికి ప్రయత్నించడం ప్రజాస్వామ్యం మనుగడకు తోడ్పడదని ధారియా విమర్శించారు.

1971, 72 లలో కాంగ్రెసు ప్రకటిం చిన ఎన్నికల ప్రణాళికలు, పార్టీ తీర్మానాలు, పేదరికం, నిరుద్యోగం, అధికధరలు, నిత్యావ సర వస్తువుల పంపిణీ, సాంఘిక, ఆర్థిక అస మానతల తొలగింపు, గుత్త పెట్టుబడుల నిరోధం, ప్రాంతీయ, తదితర వ్యత్యాసాల తొలగింపు, గుప్త ధనం, అవినీతిచర్యల నిరోధం, భూసంస్కరణల అమలు, విద్యావిధానంలో మార్పులు, ఎన్నికల విధానంలో సంస్కరణలు వంటి సమస్యలపై చర్యలు తీసుకుంటామన్న హామీలు కలవని ధారియా వివరించారు.

ఈ సమస్యలపైనా, కార్యక్రమాల అమలు పైనా ఇతరపక్షాలవారితో చర్చించడం ప్రజా స్వామ్య విధానమనితాను గట్టిగా అభిప్రాయ పడుతున్నానన్నారు

శ్రీ ధారియా తన ప్రకటనలో ఇంకా ఇలా వివరించారు.

"దేశం ఈనాడు అనేకరంగాలలో క్లిష్ట మైన సమస్యలను ఎదుర్కొంటున్నది. అంతే గాక సమాజంలో అసంతృప్తి, ఉద్రిక్తతలు వెలికొన్నవి. ఈ పరిస్థితిని అధిగమించాలంటే ముఖ్యమైన సమస్యలను పరిష్కరించాలి. సమస్యలను రాజకీయాలతో ముడిపెట్టడం వల్ల సమస్యలు మరింత జటిలమవుతాయి. పరిష్కారానికి బదులు, వాటిపై నిరంతరం చర్చించుకుంటూపోతే అసలు లక్ష్యానికి దూర మవుతాము. అందుకనే, నేను జాతీయ స్థాయిలో చర్చలు జరగాలని, మనలిక సమస్య లపై ఏకాభిప్రాయాన్ని సాధించాలని సూచిం చాను. ఈ దిశలో ప్రభుత్వ, పార్టీ లేదా పార్లమెంటరీ ప్రజాస్వామ్యవిధాన మేవిధంగా విరుద్ధమో నాకు బోధపడటంలేదు.

సి. పి. ఐ. పై విమర్శలు

సి. పి. ఐ. సూత్రరహితమైన విధానాలు అనుసరిస్తున్నది. కాంగ్రెసు పార్టీలో వున్న విభేదాలను కొండంతగాచేసి ప్రచారం చేస్తు న్నది. కాంగ్రెసులో వున్న ఈ చిక్కులను ఆధారం చేసుకుని రాజకీయ ఎత్తుగడలద్వారా అధికారంలో పాలుపంచుకోడానికి సి. పి. ఐ. చేసే ప్రయత్నాలు సమ్మెకాక తప్పదు. కాంగ్రెసుపార్టీని, ఆ పార్టీ కార్యకర్తలను, నాయకులని నిజాయితీని అప్రతిష్ఠపాలు చేసే దుష్టమైన కుత్సితమైన ఎత్తుగడలను సి. పి. ఐ.చేపట్టింది.

నేను మంత్రివర్గంలో చేరినప్పటినుంచి, ఇప్పటివరకు నాకు అప్పగించిన బాధ్యతలను నెరవేర్చడానికి చిత్తశుద్ధితో ప్రయత్నించాను. అయినా కొన్ని సందర్భాలలో సీనియర్ సహచరులు, నాయకుల అభిప్రాయాలతో భేదించాను. కాని ఎన్నడూ దేశానికీ, ప్రజలకు చేసిన హామీలనుంచి వైదొలగలేదు.

విద్యావంతులైన నిరుద్యోగులకు పథ కల్పించే కార్యక్రమానికి ప్రస్తుత బడ్జెట్‌లో ఏమీ కేటాయింపులేదు. వీరి సంఖ్య అయిదు లక్షలు. ఈ కార్యక్రమం ఇంతకుముందు తన మంత్రిత్వ శాఖలో వున్నది. అలాగే బల హీనవర్గాల గృహనిర్మాణ కార్యక్రమాలకు, భూమిలేనివారికి ఇళ్ల స్థలాలు చూపే కార్య క్రమాలకు బడ్జెట్‌లో తగినంతగా కేటా యింపులులేవు.

నేను మంత్రి పదవిలో వున్నా లేక పోయినా ప్రజాస్వామ్య విలువలకోసం, సామా న్య ప్రజల సంక్షేమంకోసం ఎన్నికష్టాలు, చిక్కులు ఎదుర్కొనటికి కృషికొనసాగిస్తాను.

మహారాష్ట్ర పి. సి. సి. అధ్యక్షుడు తమపై చేసిన ఆరోపణలు అసంబద్ధమైనవని శ్రీ ధారియా ఖండించారు.

ప్రధానికి లేఖ

మంత్రి పదవికి రాజీనామా చేసిన తర్వాత శ్రీ మోహన్ ధారియా ప్రధాన మంత్రికి లేఖ వ్రాస్తూ, తాను ఏవిధమైన పొరపాటు చేయలేదని తన అభిప్రాయాలను ప్రధానికి తెలియవరచలేదని ప్రధాన మంత్రి ఆరోపిం చడం ఆశ్చర్యకరంగా వున్నదని తెలియజేశారు.

తాను ఫిబ్రవరి 26 వ తేదీనే తన అభి ప్రాయాలు వివరిస్తూ ప్రధానికి లేఖ వ్రాశా నని, అయినప్పటికీ ఈ ఆరోపణ చేయడం మరింత ఆశ్చర్యకరంగా వున్నదని ఆయన అన్నారు. ఈ లేఖ ప్రతిని ఆయన లోక్ సభ ముందు వుంచారు.

దేశ ప్రయోజనాలను, ప్రజాస్వామ్యం, కాంగ్రెసు పార్టీ, ముఖ్యంగా ప్రధానమంత్రి ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని తాను కొన్ని సూచనలతో ప్రధానికి లేఖ వ్రాశానని, రాజకీయ ఎత్తుగడలవల్ల, పై మెరుగుల ప్రచారాలవల్ల సమస్యలు పరిష్కారంకావని కూడా అందులో వ్రాశానని ధారియా పేర్కొ న్నారు.

1975-76 లో మేఘాద్రిగడ్డ ప్రాజెక్టు పూర్తి

హైదరాబాద్, మార్చి 5 : విశాఖపట్నం జిలా లో మేఘాద్రిగడ్డ ప్రాజెక్టు 1975 —76వ సంవత్సరంలో పూర్తవుతున్నదని పురపాలకశాఖా మంత్రి శ్రీ చల్లా సుబ్బా రాయుడు నేడు శాసనసభలో ప్రకటించారు.

శ్రీమతి జె. ఈశ్వరిబాయ్ (రిపబ్లికన్) ప్రశ్నకు జవాబిస్తూ, 391 లక్షలు ఖర్చు అయ్యే ఈ ప్రాజెక్టు లోజుకు డబ్బయి లక్షల గ్యాలన నీరు సరఫరా చేసే శక్తి గలి గిందని, ఈ నీరు తుత్తునాగం, ఉక్కు, యితర అనుబంధ పరిశ్రమలకు కూడా సరఫరా కాగలదని, ఆయన అన్నారు. కేంద్ర ప్రభుత్వం కోటి రూపాయలు సహాయం చేస్తానంటే రాష్ట్రప్రభుత్వం ముందుగానే సలభయి లక్షలు ఖర్చు చేసిందని, ఈ ఏడాది కేంద్రం నుంచి 60 లక్షల రూపాయలు విడుదల కాగలదని ఆశిస్తున్నానని కూడా శ్రీ సుబ్బారాయుడు అన్నారు.

1976 సెప్టెంబరు నాటికి కల్యాణి రిజర్వాయరు

తిరుపతి, మార్చి 5 : మూడు కోట్ల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న కల్యాణి ఆనకట్టను గవర్నర్ శ్రీ ఎస్. వోబులరెడ్డి సందర్శించారు. ఆనకట్ట వివరాలను చీఫ్ ఇంజనీరు శ్రీ జె. రామారావు వివరించారు.

1975 సెప్టెంబరు నాటికి ఈ ఆన కట్ట నుంచి రోజుకు అయిదు లక్షల గ్యాలన్ల నీరు సప్లయి చేయగలుగుతారన్నారు. 1976 మార్చినాటికి 20 లక్షల గ్యాలనులు సప్లయి చేయవచ్చునన్నారు. 1976 సెప్టెంబరునాటికి నిర్మాణం పూర్తి అయితే రోజుకు 40 లక్షలు సప్లయి చేయగలుగుతుంది. అయితే ఆర్థిక మైన లుబ్బుదలు నిర్మాణంలో ఎదురవు తున్నాయని ఆయన చెప్పారు. జీవిత బీమా సంస్థనుంచి తిరుమల తిరుపతి దేవస్థానం నుంచి నిధులు సమకూరితే ఆనకట్ట నిర్మాణం పూర్తి అవుతుందని తిరుపతి అవసరాలు పూర్తిగా తీరగలవని అన్నారు.

ఆనకట్ట నిర్మాణంలో గల ఆర్థిక విషయా లను ముఖ్యమంత్రితో తాము మాట్లాడుతా మని శ్రీ వోబులరెడ్డి చెప్పారు. అవసరమైన నిధులు విడుదల అయ్యేట్లు చూస్తామన్నారు. పత్రికా విలేకరులతో గవర్నర్ గోష్ఠి జరిపారు.

కర్నూలు మునిసిపాలిటి—టెండరు నోటీసు

ఈ క్రింద పేర్కొనబడిన పనులకుగాను సీలువేసిన టెండర్లు నిర్ణీత ఫారములో దరా వర్తు సొమ్ముతో సహా ఈ క్రింది సంతకపుదారునిచేగాని అతనిచే అధికారము యివ్వబడినవ్యక్తిచే తేది 18—3—75 సాయంత్రము 4—00 గంటలవరకు తీసుకొనబడును.

సదరు టెండర్లను అదేరోజున సాయంత్రము 4—30 గంటలకు టెండరుదారుల సమక్షములో లేక ఆ సమయమున హాజరైనవారి ప్రతినిధుల ఎదుట తెరువబడును.

టెండరు డాక్యుమెంట్లు మునిసిపల్ ఇంజినీరువారిచే ఈ క్రింది విధముగా ఆయా పను లకు గుర్తించిన ఖరీదు చెల్లించి ఆఫీసు పనిచేయు కాలములో 10—3—75 నుండి 17—3—75 వరకు పని రోజులలో సాయంత్రము 3—00 గంటల నుండి 5 గంటల వరకు పొందవచ్చును.

వ. నెం.	పని పేరు	ఎస్టిమేటు విలువ	ధరావత్తు సొమ్ము	సెడ్యూలు ఖరీదు
		రూ.	రూ.	రూ—పై
1.	టవున్ ఏరియాలో బి. టి. సర్‌ఫేస్ మరియు వేరింగ్‌కోట్ ప్రొవైడ్ చేయుట (3 నెంబర్లు)	34,500/—	865/—	15—45
2.	జమ్మా మసీదు నుండి డోర్ నెం. 53/36 వరకు పి. సి. పేవ్‌మెంటు వేయుట. (1 నెం)	10,500/—	265/—	5—15
3.	అజంతా హోటల్ నుండి 11 & 12 పోర్టు జంక్షన్ వరకు వాటర్ పైప్స్ పి. వి. సి. పైప్ లైన్‌తో పునరుద్ధరించుట. (పైపులు, స్పెషల్స్ సప్లయి చేయుట మాత్రము) (1 నెం)	5,800/—	145/—	5—15
4.	ఫిల్టర్ బెడ్సు మరియు లో లిఫ్ట్ పంపు హౌసుకు స్టాటర్స్, పైప్‌స్విచ్‌లుసప్లయి చేయుట. (1నెం.)	2,745/—	70/—	3—09
5.	ఎన్. ఆర్. పేటలో డోర్ నెం. 43/149 నుండి262 వరకు క్రొత్త వాటర్ మెయిన్ వేయుట.(పైపులు,స్పెషల్సుసప్లయి చేయుటమాత్రము(1నెం.)	8,000/—	200/—	5—15

/సం./ ఎన్ ఈశ్వరయ్య.
కమీషనర్ & స్పెషల్ ఆఫీసర్.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

పబ్లిక్ వర్క్స్ డిపార్టుమెంటు — టెండరు నోటీసు

ఈ దిగువనుదహరించినపనులకు సీల్డు టెండర్లు పబ్లిక్‌వర్క్స్ డిపార్టుమెంటులో 1,2,3వ తరగతులలో జి.ఒ.నెం. 1077 తేది 10—7—67 ప్రకారము రిజిష్టరుకాబడిన కంట్రాక్టర్లనుండిమాత్రము మరియు ప్రసిద్ధచెందిన సంస్థలు(Reputed firms) నుండి సూపరింటెండింగుఇంజనీరు ధవళేశ్వరంవారిచే వారికార్యాలయమునందు 22—3—75 తేదీ సాయంకాలము 3గంటలవరకు తీసుకొనబడి అదే రోజున 3—30గంటలకు కంట్రాక్టర్లులేక వారిచే నియమితులయిన ఏజంట్లుసమక్షమున తెరువబడును.

పరుగు నెం.	పని పేరు	కంట్రాక్టు పద్ధతి	ధరావత్తు సొమ్ము	టెండరు పత్రముల విలువ అమ్మకపు పన్నుతోసహా	టెండరు పత్రములు అమ్మకపు తేదీలు	టెండరు పత్రములు ధరఖాస్తులు స్వీకరించు ఆఖరుతేది	పనిపూర్తి చేయు కాలము
			రు.	రు.పై			
1.	పల్లంకుర్రు — కందికుప్ప పైడలు బేంకు0.00కి.మీనుండి5.00 కి.మీ వరకు యింప్రూవుమెంటుచేయుట.	ఎల్. ఎస్	1220	9—50	12.3.75 నుండి 15.3.75	10.3.75	2 మాసములు
2.	—డిటో— —డిటో— 5.00 కి.మీ. నుండి 10.40కి.మీ వరకు యింప్రూవుమెంటుచేయుట.	ఎల్. ఎస్	1450	10—50	—డిటో—	—డిటో—	—డిటో—
3.	కందికుప్ప—యస్. కె. పల్లి పైడలు బేంకు 10.40 కి.మీ. నుండి 15.00 కి.మీ వరకు యింప్రూవుమెంటు చేయుట.	ఎల్. ఎస్	1280	9—50	—డిటో—	—డిటో—	—డిటో—
4	—డిటో— —డిటో— 15.00కి.మీ.నుండి 19.20 కి.మీ. వరకు యింప్రూవుమెంటు చేయుట.	ఎల్. ఎస్	1150	9—50	—డిటో—	—డిటో—	—డిటో—
5.	—డిటో— —డిటో— 19.20కి.మీ. నుండి 24.80కి.మీ. వరకు యింప్రూవుమెంటుచేయుట.	ఎల్. ఎస్	1160	9—50	—డిటో—	—డిటో—	—డిటో—

3. టెండరుపత్రములు పైనుదహరించినకాలములో కార్యాలయము పనిచేయు దినములందు, సూపరింటెండింగు ఇంజనీరువారి కార్యాలయము నుండి పొందవచ్చును.
4. టెండరుపత్రములు దాఖలుచేసినవారు పైనుదహరించిన పైకమును గోదావరిసెంట్రలుడివిజను ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు ధవళేశ్వరవారిపేర సమర్పించుట్రెజరీలో882 cash Remittances ఖాతాకుజమకట్టించినారేక గోదావరిహెడ్‌వర్క్స్‌డివిజను ఎగ్జిక్యూటివ్‌ఇంజనీరు ధవళేశ్వరమువారిఆఫీసులో ఆనుమతిపొందుటలోసొమ్ముచెల్లించి, సదరుసొమ్ముబాబత్రుజతీచలానాగాని,హెడ్‌వర్క్స్ డివిజను

సిక్కిం రాజు ఎదుట నిరసన ప్రదర్శనలు : యువ కాంగ్రెస్ నాయకునికి గాయాలు

గాంగ్‌టక్, మార్చి 5 : సిక్కిం యువ కాంగ్రెసు కార్యకర్తలకు, రాజు చోగ్యాల్ అంగరక్షకులకు మధ్య నిన్న జరిగినకొట్లాటలోయువ కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ రామచంద్ర పాడియాల్ గాయపడ్డారు.

సిక్కింరాజు నిన్న సాయంత్రం 5 గంటలకు గాంగ్‌టక్ చేరారు.

సిక్కింరాజు చోగ్యాల్ కలకత్తా నుండి బయలుదేరి సాయంత్రం నాలుగు గంటల సమయానికి సరిహద్దు పట్టణం రంగ్‌పో చేరేటప్పటికి ఆయనకు నిరసనగా ప్రదర్శనలు జరుపటానికి శ్రీ పాడియాల్ నాయకత్వాన యువకాంగ్రెస్ కార్యకర్తలు సిద్ధంగా వున్నారు.

రంగ్‌పో వంతెనపైన రోడ్డుకు అడ్డంగా అరోధాలు పెట్టారు. ప్రదర్శకులు నల్ల జెండాలతో దినాదాలు చేశారు. ఆ సమయంలో ప్రదర్శకులకు సిక్కిం రాజు వెంట వస్తున్న అంగరక్షకులకు మధ్య కొట్లాట జరిగింది. ఆ కొట్లాటలో శ్రీ పాడియాల్ గాయపడ్డారు.

సిక్కింరాజు ప్రకటన

కలకత్తా, మార్చి 5 : సిక్కింకు ప్రత్యేక ప్రతిపత్తిని కలుగ చేయటానికి, సిక్కింలో ప్రజలకు బాధ్యత వహించే ప్రభుత్వాన్నిఏర్పాటు చేయటానికి తాము కృత నిశ్చయంతో వున్నట్లు సిక్కిం చోగ్యాల్ నిన్న యిచ్చట విలేకరులతో ప్రసంగిస్తూ అన్నారు.

గాంగ్‌టక్ వెడుతూ ఆయన డండం విమానాశ్రయంలో విలేకరులతో ప్రసంగిస్తూ భారత ప్రభుత్వంతో చర్చలకై తాము ఢిల్లీ వెళ్లాలని అనుకుంటున్నట్లు తెలిపారు. జనవరి ఆఖరున భారత విదేశాంగశాఖ కార్యదర్శి తమకు ఒక లేఖవ్రాస్తూ ఫిబ్రవరిలో చర్చలు జరిగితే బాగుంటుందని పేర్కొన్నారనీ అయితే శ్రీ కేవల్‌సింగ్ పదవిత్రిడిలో వున్నందున ఫిబ్రవరిలో చర్చలు జరుగలేదనీ అన్నారు

సిక్కింరాజు హోదాను మార్చటానికి ముందు సిక్కింలో స్వేచ్ఛాయుతంగా ప్రజల అభిప్రాయ సేకరణ జరగాలని తాము మొదటి నుండి కోరుతున్నామని యీ విషయమై మళ్లీ భారత ప్రభుత్వానికి లేఖ వ్రాశామనీ రాజు అన్నారు.

సిక్కింకు ప్రత్యేక ప్రతిపత్తిని సాధించటానికి తాము సకల ప్రయత్నాలు చేయగలమని ఆయన స్పష్టం చేశారు.

నేపాల్‌రాజు పట్టాభిషేకం సమయంలో తాము భారతఉపరాష్ట్రపతి శ్రీ జత్తి,భారత పౌరయాన మంత్రి శ్రీ రాజ్ బహదూర్‌ను, ఇంధనం మంత్రి శ్రీ పంత్‌ను కలుసుకున్నామని, శ్రీ రాజ్ బహదూర్ శ్రీ పంత్‌లు చాలా సానుభూతితో తాము చెప్పింది విన్నారనీ చోగ్యాల్ అన్నారు.

భూట్టాండులో తాము చాలామంది ప్రముఖులను కలుసుకున్నామనీ వారంతా తమపట్ల సానుభూతితో ఉన్నారనీ శ్రీ చోగ్యాల్ అన్నారు.

—:o:—

రాష్ట్ర హైకోర్టుకు ఇద్దరు అదనపు న్యాయమూర్తులు.

న్యూఢిల్లీ, మార్చి 5 : ఆంధ్రప్రదేశ్ హైకోర్టు అదనపు న్యాయమూర్తులుగా శ్రీ ఆమంచర్ల గంగాధరరావు, శ్రీ కామిరెడ్డి జయచంద్రారెడ్డి గార్లను రాష్ట్రపతి నిన్న నియమించారు. వీరు తమ పదవీ బాధ్యతలను స్వీకరించిన నాటినుండి రెండు సంవత్సరాల పాటు అదనపు న్యాయమూర్తులుగా వుంటారు.

—:o:—

జైపూర్, మార్చి 5 : రాజస్థాన్ 1975—76 బడ్జెట్ కొత్త పన్నులు లేకుండా రు. 874 లక్షల లోటుతో ఆర్థిక మంత్రి శ్రీ చందన్‌మల్‌వైద్ శాసనసభకు అందజేశారు. ఈ లోటుకూడా కేంద్రం నుంచి రాగల సహాయం, రాష్ట్రప్రభుత్వం ఇతరత్రా తీసుకునే చర్యలవల్ల భర్తీ కాగలదన్నారు. ఉద్యోగులకు అదనపు డి. ఏ. కింద రు. 12.85 కోట్లు కేటాయించామన్నారు.

నేలపాడు చెరువు: మంత్రి హామీ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 5: గుంటూరు జిల్లా నేలపాడు గ్రామంలో చెరువు ఆక్రమణ జరగకుండా మంచి నీటికి ఉపయోగపడేటట్లు చూస్తామని రెవిన్యూ మంత్రి శ్రీ పి. నరసారెడ్డి నిన్న ఉదయం శాసనసభలో పేర్కొన్నారు.

శ్రీ నిశ్శంకరరావు వెంకటరత్నం (పి. డి.) శ్రీ పి.హెచ్. పీటర్‌పాల్ (కాం) సంయుక్తంగా ప్రతిపాదించిన సావధాన తీర్మానంపై మంత్రి ఒక ప్రకటన చేస్తూ నేలపాడు చెరువు విస్తీర్ణం 78.49 ఎకరాలని, ఇందులో 36 ఎకరాలు ఆనవసరమని అంచనా వేయబడిందని అన్నారు. ఒక నేళ చెరువు భూమి కేటాయించబడినవారు యోగ్యులు కలవారయితే వారికి ప్రత్యామ్నాయ భూమి కేటాయించి చెరువు మంచినీటికి ఉపయోగపడేటట్లు చూస్తామని మంత్రివివరించారు.

అంతకు ముందు శ్రీ వెంకటరత్నం మాట్లాడుతూ చెరువును ధనవంతులు, గ్రామాధికారులు ఆక్రమించుకొని, ప్రజలకు మంచినీటి వసతి లేకుండా చేస్తున్నారని ఆరోపించారు.

శ్రీ పీటర్‌పాల్ మాట్లాడుతూ మంచి నీటి చెరువును పట్టాలుగా యిచ్చిన అధికారి పై చర్య తీసుకోవాలని కోరారు.

పెట్రోలియం ఉత్పత్తి దేశాల అధినాయక సభ ప్రారంభం

అల్జీర్స్, మార్చి 5 : పెట్రోలియం ఉత్పత్తి దేశాల అధినాయక సభకు అల్జీరియా అధ్యక్షుడు హువారీ బుమెదియన్ నిన్న ఇక్కడ ప్రారంభోత్సవం చేశారు.

చమురుధర పడిపోవడానికి ఉత్పత్తి దేశాలు అనుమతించబోవని ఆయన ప్రకటించారు.

తగ్గింపు ధర విక్రయ విధానాన్ని అనుసరించే సమస్యేలేదని, యిలాంటి విధానంఉత్పత్తి దేశాలను నాశనం చేయగలదని ఆయన హెచ్చరించారు.

రేణిగుంట—బందరు ప్యాసెంజర్ రైళ్లు

హైదరాబాదు, మార్చి 5 : రేణిగుంట బందరు ప్యాసింజర్ రైళ్లను మార్చి 10వ తేదీ నుంచి విజయవాడ, రేణిగుంటల మధ్య మాత్రమే నడుపుతారు. బందరు—విజయవాడ మధ్య ఈ రైళ్ల ప్రయాణాన్ని తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు దక్షిణ మధ్యరైల్వే ఒక పత్రికా ప్రకటనలో తెలియ జేసింది.

ఆస్ట్రేలియా గవర్నర్ జనరల్ సర్ జాన్‌కెర్ ఫిబ్రవరి 27న న్యూఢిల్లీ విచ్చేసినప్పుడు పాలం విమానాశ్రయంలో రాష్ట్రపతి శ్రీ ఫక్రుద్దీన్ వారికి స్వాగతమిచ్చినప్పటి చిత్రం

ఆహారధాన్యాల రవాణాఛార్జీ హెచ్చింపు : రాజ్యసభలో విమర్శ

న్యూఢిల్లీ, మార్చి 5: రైల్వే బడ్జెట్‌పై నిన్న రాజ్యసభలో చర్చ జరిగినప్పుడు ఆహారధాన్యాల రవాణా చార్జీలను పెంచాలన్న ప్రభుత్వ ప్రతిపాదనను కొంతమంది సభ్యులు నిశితంగా విమర్శించారు.

ధరలను పెంచడానికే వర్తకులు శంకరస్థితిని అదనుగా తీసుకోగలరన్న భయాన్ని వారు వ్యక్తం చేశారు. రవాణా రేట్లను పెంచడం వల్ల అన్ని వస్తువుల ధరలు పెరిగి పోతాయని శ్రీమతి రత్నాబాయ్ శ్రీనివాసరావు (కాం) అన్నారు. ప్రయాణీకుల టిక్కెట్ల ధరలను పెంచక పోవడం, నమ్మలో పాల్గొన్న రైల్వే సిబ్బంది తప్పులను మన్నించడం వంటి చర్యలను సభ్యులు హర్షించారు.

అయితే కొందరు ప్రతిపక్ష సభ్యులు రైల్వే బోర్డు పనితీరును విమర్శించారు.

రైల్వే పరిపాలనలో అవినీతి వున్నదని ముఖ్యంగా వ్యాగన్ల కేటాయింపులో యిది కనవస్తున్నదని వారు ఆరోపించారు.

దేశంలోని వెనుకబడిన ప్రాంతాలకు రైలు సౌకర్యాలను విస్తరింప చేయడం గురించి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని దాదాపు చర్చలో పాల్గొన్న సభ్యులందరూ కోరారు. శ్రీ ఎన్.జి. గోరే (ఎస్. పి.) మాట్లాడుతూ కలకత్తా, బొంబాయి వంటి నగరాలలో భూగర్భ రైలు మార్గాలను నిర్మించడానికి వందలాది కోట్ల రూపాయిలను ఖర్చు పెడుతున్నారేగాని వెనుకబడిన ప్రాంతాలకు రైలుమార్గాలను చేయడానికి ఒక్కపైసాను కూడా వెచ్చించడం లేదని ఫిర్యాదు చేశారు.

—:o:—

జూదంలో వోడి కుటుంబంతో ఆత్మహత్య

గుడివాడ, మార్చి 5: మొన్న రాత్రి బస్సు స్టాండ్‌కు ఎదురుగా ఉన్న ఒక స్థానిక లాడ్జిలో అరుగొలనుకు చెందిన జి. కాశివిశ్వేశ్వరరావు (25) అతని భార్య, పిల్లవాడు మూగ్గురు ఎండ్రిన్ త్రాగి ఆత్మహత్య చేసుకున్నారు. జూదంలో బాగా నష్టపోయిన కాశివిశ్వేశ్వరరావు తాను ఎండ్రిన్ తీసుకుని మిగతా వారికి కూడ ఎండ్రిన్ ఇచ్చినట్లు పోలీసులు తెలియచేసున్నారు. స్థానిక సబ్‌ఇన్‌స్పెక్టర్ శ్రీ సూర నారాయణరెడ్డి దర్యాప్తు జరుపుతున్నారు.

—:o:—

ప్రముఖ స్మగ్లర్ కొంకణి పరారీ

న్యూఢిల్లీ, మార్చి 5 : ప్రముఖ దొంగ రవాణాదారుడు హోజీమస్తాన్‌కు సహచరుడైన అజీజ్ కొంకణి పరారీలో ఉన్నాడని, ఇతడిని నేరస్థునిగా వెంటనే ప్రకటించాలని రాష్ట్రప్రభుత్వాన్ని కోరామని నిన్న రాజ్యసభలోఆర్థిక శాఖ సహాయమంత్రి శ్రీ ప్రనాచ్‌ముఖర్జీ చెప్పారు.

ఇతనిపై రెండు కేసులు కోర్టులో విచారణలో వున్నవి. కొంత సమాచారం సేకరించిన తర్వాత ఇతడిని నిర్బంధంలోకి తీసుకోవలసిందిగా ప్రభుత్వం ఉత్తర్వు చేసింది. కానిఅజీజ్ కొంకణి పరారైనాడు. చట్టం ప్రకారం ఇతడిని స్వయంగా నేర్నాని అంగీకరించిన వ్యక్తిగా ప్రభుత్వం ప్రకటించాలని ఆదేశాలు పంపినట్లు శ్రీ ముఖర్జీ తెలిపారు.

—:o:—

ఢిల్లీలో టీచర్ల సమ్మె : రాజ్యసభలో మద్దతు

న్యూఢిల్లీ, మార్చి 5: ఢిల్లీ పాఠశాలలలోని 40 వేల మంది టీచర్లు సమ్మె చేస్తున్నారు.

ఈ సమ్మె పట్ల నిన్న రాజ్యసభలో అన్ని పక్షాల వారు సానుభూతి తెలిపారు.

టీచర్ల కోర్కెలను ప్రభుత్వం అంగీకరించనందుకు నిరసనగా జనసంఘం, బి. ఎల్. డి. సభ్యులు సభనుంచి వాకౌట్ చేశారు.

టీచర్ల కోర్కెల పై వారి ప్రతినిధులలో సంప్రతింపులు జరపాలని శ్రీ నర్సింహారావ్ (సి. పి. ఐ.) శ్రీ రాజారే (బి. ఎల్. డి.) లు విద్యాశాఖ మంత్రి ప్రొఫెసర్ నూరుల్ హసన్‌కు విజ్ఞప్తి చేశారు.

వ్యవసాయ రంగం పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యం : జనసంఘ్ విమర్శ

న్యూఢిల్లీ, మార్చి 5: వరుసగా అన్ని పంచవర్ష ప్రణాళికలలోను వ్యవసాయరంగానికి తక్కువ మొత్తాలను కేటాయించినందుకు ప్రభుత్వాన్ని జనసంఘం తీవ్రంగా విమర్శించింది.

జనసంఘం మహాసభలో శ్రీ ఛైరాన్ సింగ్ షేక్ (ఎం. పి.) ఒక తీర్మానం ప్రతిపాదిస్తూ వ్యవసాయాన్ని జాతీయ ప్రాథమిక పరిశ్రమగా గుర్తించాలని కోరారు. వ్యవసాయ రంగంలో సంవత్సరానికి 10 శాతం అయినా అభివృద్ధి జరిగేటట్లు లక్ష్యంగా నిర్ణయించాలని కూడా ఆయన తమ తీర్మానంలో కోరారు. ప్రస్తుతం వున్న స్థాయికంటే తక్కువ స్థాయిలో భూమి గరిష్ఠ పరిమితి నిర్ణయం కాబోదని రైతులకు ప్రభుత్వం హామీ యివ్వాలని కూడా ఆయన కోరారు.

ఎరువులు యితర వ్యవసాయ వస్తువులపై వున్న రద్దు చేయాలని, విద్యుత్, నీరు యింకా చౌక రేట్లకు సరఫరా చేయాలని యీ తీర్మానం కోరుతున్నది.

—:o:—

అస్సాంకుమిగులుబడ్జెట్

గౌహతి, మార్చి 5 : 1975—76 సంవత్సరానికి సంబంధించిన అస్సాం బడ్జెట్‌ను రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎస్. సి. సిన్హా నిన్న శాసనసభకు సమర్పించారు. బడ్జెట్‌లో 10.42 లక్షల రూపాయిల మేరకు నికరంగా మిగులు చూపించారు. కొత్తపన్నులను వేటినీ ప్రతిపాదించలేదు.

హరిజనుల భూములకు పంటకాల్వలు : విద్యార్థుల శ్రమదానం

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

గుంటూరు, మార్చి 5 : నర్సరావుపేట తాలూకా కట్టుబడివారిపాలెంలో 100 హరిజన కుటుంబాలకు కేటాయించిన 200 ఎకరాల భూములకు సేద్యానికి ఉద్దేశించబడిన పంటకాలువల పథకానికి జిల్లా కలెక్టరు శ్రీ కె. చంద్రయ్య మొన్న ప్రారంభోత్సవం జరిపారు. లక్ష నూర రూపాయలు వ్యయం అయ్యే ఈ మొత్తం పథకం స్వయం ఉపాధి కలుగచేస్తుంది.

నర్సరావుపేటలోని శ్రీమతి కె. రాధమ్మ బ్రహ్మానందరెడ్డి కళాశాల విద్యార్థులు దాదాపు 200 మంది ఈ కాలువల నిర్మాణానికి శ్రమదానం చేశారు. వీరు పైలుస్థర దూరం పంట కాలువను త్రవ్వవలసిఉంటుంది.

నర్సరావుపేట లోటరీక్లబ్బు, విద్యార్థులకు ఆహార సదుపాయం సమకూర్చింది.

ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్

ఇప్పుడు రైతులకుకూడా ప్రత్యేక సదుపాయాన్ని కల్పిస్తోంది!

వ్యవసాయార్థం వాడేట్రాక్టర్లు

ప్రాధాన్యతతో ఇప్పించే పద్ధతిలో

(ఇంతకాలం ఇస్తున్న కార్లు, స్కూటర్లకు అదనంగా)*



ఇప్పుడు మీరు కోరే ట్రాక్టర్ని ప్రాధాన్యతతో లభింపజేసే పద్ధతిలో పొందడానికొక అపూర్వావకాశం! మీరు చెయ్యవలసినదంతా యిదే—విదేశంలోనున్న మీ బంధువుని భారతదేశంలోని ఐఓబి యొక్క ఏ శాఖ (బ్రాంచి)లోనైనా ఒక "నాన్-రెసిడెంట్" (ఎక్స్‌టెర్నల్) ఖాతాను ప్రారంభించమని కోరండి.
ఆ తర్వాత అతనిని ట్రాక్టరు, కారు లేక స్కూటర్ విలువ + 10%కు సమమైన ధనాన్ని మీ పేరిటనున్న ఒక ఖాతాకు హార్డ్‌డాలికి అంగీకారాన్ని ఇవ్వమనండి. (ఈ ఖాతాను తిరిగి మార్చడానికిగాని, ఇండులోంచి మీరు వాడడానికిగాని వీలుండదు)
ఇందువల్ల మీ బంధువుకికూడా ఎన్నో విధాల లాభాలు కలుగుతాయి. వాటిలో కొన్ని:

- 23% అంతకన్న అధికపు వడ్డీ మాయొక్క 'రీ-ఇన్వెస్ట్‌మెంట్' పద్ధతి మూలంగా పన్నుల మినహాయింపు సౌకర్యంతో లభిస్తుంది
- ఎటువంటి అడ్డంకులు లేకుండా మీ మొత్త ధనాన్ని, వడ్డీతో సహా విదేశీ కరెన్సీలో తిరిగి పొందే సౌకర్యం వుంటుంది.
- మీరు అదా చేసిన మొత్తాన్ని భారతదేశంలో మీ యిష్టానుసారం వాడుకునే సదుపాయం వుంటుంది.

వివరాలకు—మీకు సేవ చేయడంకోసం వేచివున్న మా మేనేజరును—మీ సమీపంలోనున్న మా బ్యాంకు బ్రాంచిని సంప్రదించండి. లేదా బిజినెస్ ప్రమోషన్ డివిజన్, ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంకు, 151, మౌంట్ రోడ్, మద్రాసు-600002 అన్న విలాసానికి వ్రాయండి.

ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్
మీ బాగోగుల్ని కోరే ఉత్తమ మిత్రుడు

HT-IOB 8063

*ఇప్పుడు సిమెంటుకూడ ప్రాధాన్యత పద్ధతిలో ఇవ్వబడుతోంది.

హెచ్చరిక

తీపిగుణాన్ని పెంచేదార్థముల(Sweetening Agents) వ్యాపారం చేసే ప్రతియొకరికి యిందుమూలముగా తెలియపర్చడ మేమనగా "పారస్‌స్వీటెనింగ్ ఏజంట్లు" తమసంస్థచే గడచిన పెక్కు సంవత్సరములుగా వుత్పత్తి చేయబడుటంలేదు. దీనికి బహుళ ప్రచారము వుండినందున దీని నకిలీ సరుకును తయారుచేసి, మా పేరుతో విరివిగా విక్రయింపబడుతున్నట్లు తెలియవచ్చినది ఆ విధంగా వ్యాపారం చేసేవారు ఇందువిషయంలో తన/తమ పూర్తి బాధ్యతపైనే వ్యవహరించగలరు :
మేము ప్రస్తుతము "స్కెల్ సాకరిన్550ఇన్‌సాల్యుబుల్"మాత్రమే తయారుచేయుచున్నాము.

ఆర్. సి. కెమికల్ ఇండస్ట్రీస్
ఏ 87 వోళ్లా ఇండస్ట్రియల్‌ఏరియా, సెక్ II, న్యూఢిల్లీ–110020.

ప్రముఖ వైద్యులు
పళని డా. ఎస్. కలైముత్తు
R.M.P. (Ind) V.V.C., A.M.I.E.
మీ పట్టణానికి విచ్చేస్తున్నారు.
పురుషుల అన్ని అనారోగ్యములను,ఉబ్బసం, చర్మవ్యాధులు,మొలలు, ఉదర సంబంధమైన మరియు యితర వ్యాధులను స్వయంగా పరీక్షించెదరు. 1 నెల వైద్యమునకు : హైక్లాస్ రు. 90—00 ఆస్థమా సెట్ : రు. 34, చర్మవ్యాధుల సెట్ రు. 31—00
మా డాక్టర్ల బృందాన్ని మద్రాసు బ్రాంచిలో, నెం. 41, నైనప్పపిధి, పున్నడి (పోస్ 21448) మద్రాసు—1 నందు ప్రతినెల 1 నుండి 7వ తేదీవరకు స్వయంగా కల్పుకొని మందులు తీసుకొనండి.
మాడాక్టర్లను మీరు యితరప్రదేశములలో స్వయంగా కల్పుకొనగలతేదీలు,సమయము.
నెల్లూరు: ప్రతినెల 6వతేదీ శ్రీ కోమలలాడ్జి, జె. జి. పిధి. ఉ. 9 గం. నుండి సా. 4 వరకు
తిరుపతి : " 7వతేదీ హోటల్ భీమాస్, రైల్వే స్టేషన్‌వద్ద ఉ. 9 నుండి మ.12వరకు.
చిత్తూరు : " 7వతేది : ఎం. ఎస్.ఆర్. లాడ్జి హైరోడ్, మ.2గం. నుండి4 గం. వరకు.

గమనిక:—సిద్ధ అవుషధములు నెలల తరబడి తీసుకోవలసిన అవసరంలేదు.
PALANI SIDDHAR VAIDYASALAI,
Phone : 316, Palani-624601, Tamilnadu.

పశువులు కల్గినవారు
ప్రతి పశువు మీద సంవత్సరానికి రు. 500/- చొప్పున అదికంగా సంపాదించుటకు వాటికి పెట్టండి
బూన్-ఓ-మిల్క్*
మీ గొర్రెలు మరియు ఆవులకు క్రమంగా ప్రతి రోజు బూన్-ఓ-మిల్క్ పెట్టండి. ఎక్కువ క్రొవ్వులో, మిక్కిలి మీగడతో కూడిన పాలను పొందండి. కేవలం బూన్-ఓ-మిల్క్ ద్వారా పెద్ద తరగతి క్రమబద్ధం.
బూన్-ఓ-మిల్క్ పశు ఆహారాన్ని పూరించేది
ఎరోస్ అగ్రో-వెట్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లి.

మార్చి 8న సాక్స్‌బే నియామక పత్రాల సమర్పణ

న్యూఢిల్లీ, మార్చి 5 : భారత్‌లో అమెరికా రాయబారిగా నియమితులయిన శ్రీ విలియం సాక్స్‌బే మార్చి 8వ తేదీన తన నియామక పత్రాలను భారత రాష్ట్రపతికి సమర్పిస్తారు. శ్రీ సాక్స్‌బే మార్చి రెండున భార్యతో ఢిల్లీ వచ్చారు.

కాశ్మీరుపై అబ్దుల్లాతో ఒప్పందం: లోక్‌సభ ఆమోదం

న్యూఢిల్లీ, మార్చి 5 : కాశ్మీరు సమస్యపై ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి, షేక్ అబ్దుల్లాకు మధ్య కుదిరిన ఒప్పందాన్ని లోక్‌సభ నిన్న ఆమోదించింది.

ఈ ఒప్పందానికి వ్యతిరేకంగా 8 మంది సభ్యులు మటుకే వోటు చేశారు.

ఈ అంశంపై ప్రధాన విమర్శకుడయిన జనసంఘ నాయకుడు శ్రీ వాజ్‌పేయి ప్రతిపాదించిన ప్రత్యామ్నాయ తీర్మానాన్ని సభ వారు 8—191 వోట్లతో తిరస్కరించారు. కాశ్మీరు ఒప్పందాన్ని ఆమోదిస్తున్నట్లు కాంగ్రెసు సభ్యుడు శ్రీ గోస్వామి ప్రతిపాదించిన తీర్మానం 191—8వోట్లతో సభ ఆమోదించింది.

సభలో జరిగిన చర్చకు ప్రధాని సమాధానం చెబుతూ రాజ్యాంగంలోని 370వ అధికరణంలో కాశ్మీరుకు గల ప్రత్యేక సౌకర్యాన్ని గురించి వివరించారు. ఈ అధికరణ వలన రాజ్యాంగంలోని ముఖ్యాంశాలను రాష్ట్రప్రభుత్వం ఆమోదంతో కాశ్మీరుకు వర్తింప చేయటమే 370 వ అధికరణం లక్ష్యమని ప్రధాని వివరించారు.

కాశ్మీరు ఒప్పందంలో కొన్ని రహస్యమైన అంశాలు వున్నాయన్న కొందరి అనుమానాన్ని శ్రీమతి గాంధి తమ ప్రసంగంలో ఖండించారు.

ఇతర రాష్ట్రాలకు కూడ ఎక్కువ స్వయం నిర్ణయ అధికారాలు వుండాలని డి.ఎం.కె. సభ్యునితో సహా పలువురు చేసిన వాదనను ప్రధాని ఆమోదించకుండా యీ వాదనను ప్రజలు అంగీకరించరని పేర్కొన్నారు.

కాశ్మీరు ఒప్పందాన్ని జనసంఘం బలపరుస్తుందన్న తన ఆశను అడ్వియాణీయనారని ప్రధాని అంటూ విశ్వాసంతో ముందుకు సాగితే సరస్వరం వున్న అనుమానాలు తొలగి పోతాయన్న విషయాన్ని జనసంఘం అర్థం చేసుకోగలదని తాను విమర్శించాలు.

రాజ్యాంగం పరిధిలోనే కాశ్మీరు ఒప్పందం కుదిరిందని ప్రధాని పునరుద్ఘాటిస్తూ ప్రత్యేక పరిస్థితులు, అవసరాల దృష్ట్యా కొన్ని రాష్ట్రాలకు ప్రత్యేక సౌకర్యాలు కలిగించినప్పటికీ దేశ సమగ్రత పటిష్ఠంగానే వుంటుందని పేర్కొన్నారు.

భీమడోలు వాస్తవ్యుని అరెస్టు

ఏలూరు, మార్చి 5: ధాన్యాన్ని పెద్దఎత్తున నిల్వ చేసినందుకు, దొంగ చాటుగా ధాన్యాన్ని బియ్యాన్ని విక్రయిస్తున్నందుకు భీమడోలుకు చెందిన కొనకళ్ళ నాగేశ్వరరావు అనే వ్యక్తిని అంతరంగిక భద్రతా చట్టం(మైసా) క్రింద అరెస్టు చేసి రాజమండ్రి సెంట్రల్ జైలుకు పంపించారు. జిల్లా మేజిస్ట్రేటు శ్రీ జి. కె. రెడ్డి ఉత్తర్వుల మేరకు ఈ అరెస్టులు జరిగాయి.

కరెన్సీ నోట్ల విషయంలో ప్రజలను మోసం చేస్తున్నందుకు ఏలూరుకు చెందిన జి. జగన్మోహనరావు, జి. వెంకటేశ్వరరావు అనే వారిని క్రిందటి వారంలోనే 'మైసా' క్రింద అరెస్టు చేసి రాజమండ్రి సెంట్రల్ జైలులకు పంపించారు. (స్వని)

విజయవాడలో మరో వంద చౌక దుకాణాల ఏర్పాటు

విజయవాడ, మార్చి 5: ఏప్రిల్ ఒకటవ తేదీనుంచి విజయవాడలో మరో వంద చౌక దుకాణాలను ప్రారంభించనున్నట్లు కృష్ణా జిల్లా కలెక్టర్ శ్రీ కె.ఆర్. వేణుగోపాల్ నిన్న రాత్రి ఇక్కడ ప్రకటించారు.

పట్టణ వినియోగదారుల మండలి సమావేశంతో మూడు గంటల సేపు జరిగిన చర్చలో పలువురు సభ్యులు చేసిన సూచనలకు ఫిర్యాదులకు శ్రీ వేణుగోపాల్ సమాధానమిస్తూ ముఖ్యంగా దుర్గిలు పర్గాల వారికి బియ్యం తదితర నిత్యావసర వస్తువులను సక్రమంగా సరఫరా చేయడం కోసం ఈ చౌక దుకాణాలను నిర్వహించడం జరుగుతుందన్నారు.

చిన్న రైతులను వేధించడం లేదు

లెవీ ధాన్యం సమీకరణ సమయంలో చిన్న రైతులను అధికారులు వేధిస్తున్నారన్న విమర్శలను కలెక్టర్ ఖండించారు. రైతులలో అధిక సంఖ్యాకులు అధికారులతో సహకరించారని, లెవీ క్రింద జిల్లాలో యింతవరకు 78 వేల టన్నుల ధాన్యాన్ని సేకరించడం జరిగిందని ఆయన తెలిపారు. అక్రమంగా నిల్వ చేయడం కోసం లెవీని ఎగవేస్తున్నవారి పైనే చర్యను తీసుకుంటున్నామని ఆయన అన్నారు.

బియ్యం వర్తకులంతా కలిసి కొరతను సృష్టించడానికి ప్రయత్నించినట్లయితే ప్రభుత్వం ఆ సవాలును ఎదుర్కోడానికి సమాయుకు వచ్చి పిల్లర్లను తొలగించి వేయగలదని ఆయన హెచ్చరించారు.

పి. కార్డులు వున్న వారికి గోధుమలు సరఫరా చేయగలమని ఆయన హామీయిచ్చారు. చౌక దుకాణాలు తనిఖీ చేయడానికి వార్డు సంఘాలను ఏర్పాటు చేయాలని ఒక సభ్యుడు చేసిన సూచనను పరిశీలించడానికి కలెక్టర్ అంగీకరించారు. సభకు శ్రీఎం. నాగభూషణం అధ్యక్షత వహించారు. ఉపాధ్యాయులకు, వైద్యులకు, యువజన కాంగ్రెస్‌కు, ఎపిహెల్కు ప్రాతినిధ్యం వహించే 12 మంది సభ్యులతో పర్యవేక్షించారు.

ఇప్పుడు ! భారతదేశంలో మొట్టమొదటిసారిగా రూపొందింపబడింది

సైట్రోలేన్* 5-జి

అంతర్గత కీటకనాశని

పరిపైరును పీడించే ముఖ్యమైన అన్ని రకాల తెగుళ్ళనూ పూర్తిగా అరికట్టగలిగే ఏకైక కీటకనాశని!

ఇటువంటి కీటకనాశని ఇంతకు పూర్వమెన్నడూ ఉద్భవించలేదు ! గుళికలయినంతో ఉంటే శక్తివంతమైన సైట్రోలేన్ 5-జి రెండు అసాధారణమైన విధాలలో—అంతర్గత మరియు అరికిడనర్గల ద్వారా—పరి పైరుకు రక్షణ సమకూరుస్తుంది. అది పరి పైరు వేళ్ళమూలాల లోపికి చొచ్చుకుని మొక్కలంతటా వ్యాపిస్తుంది ! ఫలితంగా కాండము తొలుచుపురుగులు, మిడతలు, గుల్లపైన, పేంకి నల్లులు మరియు నత్తలే, కొరికే తెగుళ్ళను పూర్తిగా అరికట్టి పైరు ఏంతో ఎత్తుగా పెరిగేందుకు తోడ్పడుతుంది.

పశువులకూ మనకీరకమూ మరియు అనువైన సైట్రోలేన్ 5-జి, ఉల్లిందులు పెట్టే ఏ ఉపకరణములతోనూ పని లేకుండా ఏ సమయంలోనైనా సరే, ఏ వాతావరణంలోనైనా సరే వాడవచ్చును. దీనిని కేవలం మీ పరిపైరుపై పరిసమానంగా చల్లితేచాలు. సైట్రోలేన్ 5 జి వాడ్డ చేయడం సులభం. దీనిని కొనడం మరియు పైగా దీనిని మరదివేసేటప్పుడు తక్కువ ఖర్చవుతుంది.
తెగుళ్ళకారణంగా పరిపైరు ఆక్రమంగా నాశనం కాకుండా రక్షణ సమకూర్చుండి.
సైట్రోలేన్ 5-జి వినియోగించండి !

CITROLANE 5-G
POISON

STANAMID వ్రతి రైతూ విశ్వసించే పేరు
స్టానమిడ్ ఇండియా లిమిటెడ్, కృషికోసం రసాయనాలు
పి. ఓ. బి. 8100, బొంబాయి 400 025
* అమెరికన్ సయానమిడ్ కంపెనీ, పెయర్, న్యూ జెర్సీ యు.ఎస్.ఎ. వారి రిజిస్టర్డ్ ట్రేడ్‌మార్క్

CR-DZ-001 ఇ

స్టాకిస్టులు: ఇన్‌ఫెర్ ఏజన్సీస్,3—5—822, హైదర్‌గూడా, హైదరాబాద్—1. రామ్‌మోహన్ ఎంటర్‌ప్రైజెస్, పోస్టుబాక్సు నెం.384 ఏలూరురోడ్, విజయవాడ—2. బెల్డ్ & కంపెనీ, వెస్టా మార్కెట్, ధార్వాడ్—1., అగ్రో కెమికల్ డిస్ట్రిబ్యూటర్స్, 28. ఆర్కాట్ శ్రీనివాసాచార్ వీధి, బెంగుళూరు—53.

గంటల పంచాంగము

శ్రీ ఆనందనామ సం. మాఘ బ. నవమి :

1975 వ సం. మార్చి 6 గురువారం గురు : బ. నవమి : ప. 3.24, మూల : రా. 10.33, శేష వర్జ్యం : ఉ. 7.00 వరకు. వర్జ్యం : రా. 8.49 మొదలు 10.33 వరకు.

1975 వ సం. మార్చి 7 శుక్రవారం శుక్ర: బ. దశమి : సా. 5.11, పూర్వాషాఢ : రా. 12.58, వర్జ్యం : ఉ 9.07 మొదలు 10.58 వరకు.

శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు
(1938 – 1972)

ఆంధ్రపత్రిక

ఒరులేయవి యొనరించిన
సరవర యప్రియము తన మనంబునకగు దా
వొరులకు నవి సేయకునికి
పరాయణము పరమ ధర్మపథముల కెల్లన్
(మహాభారతము)

శ్రీ ఆనందనామ సం. మాఘ బ. నవమి : గురువారం

విశాఖ ఉక్కుఫ్యాక్టరీ

—:o:—

విశాఖపట్టణం ఉక్కుఫ్యాక్టరీ గురించి, ప్రజలలో భయ సందేహాలు ఇంకా తొలగిపోలేదంటే, మొదటి నుంచీ కేంద్ర ప్రభుత్వం ఈ ప్రాజెక్టు విషయంలో అనుసరిస్తున్న నైఖరే అందుకు కారణం. కేంద్ర ప్రభుత్వం ఈ ప్రాజెక్టును ఆమోదించి అంకురార్పణ చేసిందన్న మాటేగాని, ఆ తరువాత దీనికి సంబంధించి జరగవలసిన వ్యవహారమంతా ఇష్టంలేనట్లుగానే జరుగుతోంది అసలు ఒకప్పుడు ఈ ప్రాజెక్టును 15 సంవత్సరాల పాటు వాయిదా వేయాలని అనుకున్నారు. అయితే ప్రజలు వ్యక్తం చేసిన తీవ్ర నిరసన వల్లనైతేనేమి, రాష్ట్రప్రభుత్వం ఒత్తిడివల్లనైతేనేమి ఆ సంకల్పం కొంతమటుకు మార్చుకొని, విశాఖ ఉక్కుఫ్యాక్టరీని వాయిదా వేయబోవడం లేదని హామీ ఇచ్చారు ఆహామీ ప్రకారం ప్రాజెక్టు పని మాత్రం పెద్దగా మొదలైనదేమీ లేదు. తీరా ఇప్పుడు కేంద్ర ఆర్థిక శాఖ అధికారి ఒకరు, దీర్ఘకాలం మీదగాని ఫలితానికి రాని కొత్త ఉక్కు మిల్లులను ప్రస్తుతానికి వాయిదా వేస్తున్నట్లు చెప్పారు ఇది నిజంకాదని రాష్ట్ర పరిశమల మంత్రి శ్రీ బసిరెడ్డి వాదిస్తున్నారు. నిజం కాకపోవచ్చు కాని 75—76 కేంద్ర బడ్జెట్‌లో కన్నీటి తుడుపుగా స్వల్ప మొత్తాన్ని కేటాయించిన సంగతి కాదనలేము దీనిబట్టి కూడా ఈ ప్రాజెక్టు విషయంలో కేంద్రం ఎంత శ్రద్ధ చూపుతున్నదీ అర్థం చేసుకోవచ్చు.

మొన్న ఈ సంగతి రాష్ట్ర శాసనసభలో ప్రస్తావనకు రాగా ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ గురించి భయపడవలసిన పనిలేదని అన్నారు. ఈ ఉక్కు ఫ్యాక్టరీ అసలు రాదనే భయం కొంత తగ్గినప్పటికీ, కేంద్రం ధోరణిని బట్టి ఈ ఫ్యాక్టరీ ఇంతలో వస్తుందా అన్న సందేహం ప్రజలను పీడించకమానదు. ఎందుకంటే ఈ ఫ్యాక్టరీకి శంకు స్థాపన జరిగి నాలుగేళ్లుగడచింది. ఇంతవరకు స్థల సేకరణే పూర్తికాలేదు. పని వరమైన ప్రాజెక్టు వివేదిక ఇంకా తయారు కావలసే ఉన్నది అంటే ప్రాజెక్టు పని ప్రాథమిక దశకు కూడా చేరుకోలేదన్న మాట. దీనికి తోడు ఈ ఏడు బడ్జెట్‌లో రు. 2 కోట్లు కేటాయించగా, వచ్చే ఏడు కేటాయింపు 90 లక్షలు మాత్రమే చేశారు. ఇప్పటి అంచనా ప్రకారం 850 కోట్లు ఖర్చుకాగల ఈ ప్రాజెక్టుపని ఇలా సాగితే, ఇది ఎప్పటికి పూర్తి అవుతుందో అలస్యం యినకొద్దీ వ్యయం పెరిగి అదికూడా ఒక అవరోధంగా తయారవుతుందో ఏమోనని ఆందోళన చెందడం సహజం.

ఒకవైపు సేలం ఉక్కుఫ్యాక్టరీ పని చురుకుగా సాగుతూ కేటాయింపులుకూడా అధిక మొత్తాలలో ఉంటున్నప్పుడు దానితోపాటే ఆమోదించిన విశాఖ ఉక్కుఫ్యాక్టరీ ఎందుకు అడుగున పడిపోవలసి వచ్చిందీ అర్థంకాదు. ధనాభావం కారణమై ఉండవచ్చని, ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం నూనె దేశాల సహాయం కోసం ప్రయత్నిస్తున్నది గనుక, ఆ ప్రయత్నం సఫలమైతే విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణం ఆలస్యం కాబోదని మంత్రి శ్రీ బసిరెడ్డి అంటున్నారు. ఆ ప్రయత్నం సానుకూలం కాకపోతే విశాఖ ఫ్యాక్టరీ భవిష్యత్తు ఏమిటి అన్నది కూడ ఆలోచించాలి.

ఇప్పటికే ఎంతో ఆలస్యమైన ఈ ప్రాజెక్టుకు, అరబ్ దేశాల సహాయంతో ముడిపెట్టి మరింత ఆలస్యం చేయడం మంచిది కాదు. పరిశమల మంత్రి త్వరలో ఢిల్లీ వెళ్లనున్నారు గనుక అన్ని విషయాలు కేంద్ర నాయకులకు నచ్చచెప్పి, ప్రజల మనస్తితిని వారి కెరిగించి, కేంద్రం తగినంత శ్రద్ధ వహించి విశాఖ ఫ్యాక్టరీ సంగతి పట్టించుకునేటు చూడాలి. అది సాధించ గలిగినప్పుడు, ప్రాజెక్టును గురించి ఎటువంటి భయ సందేహాలకు అస్కారం ఉండదు.

మహిళా సహకార ఆర్థిక సంస్థ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 5 : మహిళలు ముఖ్యంగా బలహీనవర్గాలకు చెందిన వారి ఆర్థిక ఆదాయాభివృద్ధికి దోహదం చేసే వ్యవసాయం పశుగణాభివృద్ధి పరిశ్రమలు నెలకొల్పడానికి వీలుగా రు. 10 లక్షలు పెట్టుబడితో మహిళా సహకార ఆర్థిక సంస్థను నెలకొల్పడానికి ప్రభుత్వం నిశ్చయించినట్లు శిశు మహిళా సంక్షేమ శాఖ మంత్రి శ్రీమతి ఎం. లక్ష్మీదేవి నేడు శాసనసభలో చెప్పారు

పర్వతశ్రీ ఎం నారాయణరెడ్డి, ఎం. వీం కార్, పి జవార్జనరెడ్డి, శ్రీమతి జె. ఈశ్వరీబాయ్, సంయుక్తంగా ప్రతిపాదించిన సవాధాన తీర్మానంపై శ్రీమతి లక్ష్మీదేవి ఒక ప్రకటన చేస్తూ 1975 సంవత్సరం ప్రపంచ మహిళా సంవత్సరంగా పరిగణిస్తున్నందున రాష్ట్ర స్థాయిలో చేపట్టే కార్యక్రమాలు త్వరలోనే ఖరారు చేయబడతాయని అన్నారు. ఇందుకు రాష్ట్ర స్థాయిలో ముఖ్యమంత్రి అధ్యక్షులుగాఒక సంఘం ఏర్పాటయిందని జిల్లా సమితిస్థాయిలో కమిటీలు ఏర్పాటుకు ఉత్తర్వులు జరిగాయి అని ఆమె చెప్పారు.

—:o:—

గుంతకల్లులో రిలే నిరాహారదీక్షలు

గుంతకల్లు, మార్చి 5 : గుంతకల్లులో గత నెల 21వ తేది నుండి స్పిన్నింగ్ మిల్లు ఎదుట, ఐ. ఎన్. టి. యు. సి. కార్యకర్తలు, శ్రీ కళ్లె లక్ష్మయ్య, శ్రీ సి. రాముస్వామినాయుడు, ఆమరణ నిరాహార దీక్షకు మద్దతుగా, పట్టణ యువజన కాంగ్రెసు కార్యకర్తలు 25వ తేదినుండి మిల్లు ఎదుట రోజు యిద్దరు రిలే నిరాహార దీక్ష ప్రారంభించారు.

కార్మికుల కోర్కెలు, ప్రభుత్వము నెరవేర్చుట కొరకు, రిలే నిరాహారదీక్షలు, కొనసాగుతుందని, యువజన కాంగ్రెసు కార్యకర్తలు తెలియజేస్తున్నారు. ఆమరణ నిరాహార దీక్ష సాగిస్తున్న కార్యకర్తలు శ్రీ కళ్లె లక్ష్మయ్య, శ్రీ సి. రాముస్వామినాయుడులు గత నెల 24వ తేదినుండి అనంతపురములో ప్రభుత్వ ఆసుపత్రిలో, ఆమరణ నిరాహార దీక్ష కొనసాగిస్తూ కోర్కెలు సాధించేవరకు వారు దీక్ష విరమించరు అని కార్యకర్తలు తెలియజేశారు. ముఖ్యమంత్రి తదితర, మంత్రులు, అధికారులు వెంటనే స్వయంగా జోక్యము కల్పించుకొని ఐ. ఎన్. టి. యు. సి. కార్మికుల కోర్కెలు నెరవేర్చుదురని యువజన కాంగ్రెసు కార్యకర్తలు ఓజ్జిస్తేశారు.



నిర్మాణంలో ఉన్న శ్రీశైలం ప్రాజెక్టు

మందగమనంలో ఉన్న శ్రీశైలం ప్రాజెక్టు

ఒక పుష్కరం క్రితం ప్రారంభమైన శ్రీశైలం ప్రాజెక్టు పని మందగమనంలో ఉన్నది. నాల్గవ ప్రణాళికలో నిధులు నిండుకున్నందువల్ల అనుకున్న ప్రకారం పనులు జరగలేదు. నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు కృష్ణా నదిపై ఎగువన అరవై మైళ్ళదూరం కడుతున్న ఈ ప్రాజెక్టు ప్రథమదశలో 110 మెగావాట్ల యూనిట్లు నాల్గు, తరువాత మరొక మూడు మొత్తం ఏడు యంత్రాలు నెలకొల్పాలని పథకాలు రచించారు. మొదటి దశ 38 కోట్ల రూపాయల 47 లక్షలు అని చేసిన అంచనా ధరల పెరుగుదల వల్ల 126 కోట్ల 25 లక్షల రూపాయల దాకా పెరిగింది.

వర్తమాన సంవత్సరంలో బడ్జెట్ నందు కేటాయించిన 11 కోటి రూపాయలలో 8 కోట్ల రూపాయలు ఖర్చుపెట్టారు. రెండు కోట్ల రూపాయలు పునరావాస కార్యక్రమాలకు కేటాయించారు. ఆ పని కూడా అంత తృప్తికరముగా లేదు. 1977 జూన్‌లో మొదటి యంత్రం పని ప్రారంభించాలని అంటున్నారు. ఇక్కడ కట్టే డాం ఎత్తు పునాదుల నుంచి 470 అడుగులు పైన ఉంటుంది. పొడవు 1680 అడుగులు. పవర్‌హౌస్ కుడి వైపునే కడుతున్నారు. సిబ్బంది మటుకు చాలా దీక్షతో, ఉత్సాహంతో పనిచేస్తున్నారు. ఇప్పుడు అక్కడ 30 వేలమంది పని వారు పనిచేస్తున్నారు.

గత నవంబరు ఆఖరు దాకా 48 కోట్ల 38 లక్షల రూపాయలు ఈ ప్రాజెక్టుపై ఖర్చుపెట్టారు. సిబ్బందికి ఏర్పడిన నీటికొరత, ఆహారధాన్యాల కొరతను గూర్చి ఈ ప్రాజెక్టును గత శనివారం చూసిన గవర్నరు శ్రీ వోబులరెడ్డి తీర్పవలసినదిగా అధికారులను ఆదేశించారు. దీన్ని బహుళార్థ సాధక ప్రాజెక్టుగా చేయాలని, ప్రాజెక్టు నీరు సాగుకు కూడా వినియోగించేట్టు చేయాలని ఈ ప్రాంత ప్రజా ప్రతినిధులు కోరుతున్నారు. కర్నూలు అలంపురం పట్టణాల భద్రతకు కట్టం నిర్మాణము, మునిగిపోయే వంద గ్రామాల ప్రజలకు పునరావాస సౌకర్యం ఇప్పటి కన్నా చురుగ్గా జరగవలసి ఉన్నది. ప్రాజెక్టు నిర్మాణం చురుగ్గా ఉండాలని గవర్నరు అభిప్రాయపడ్డారు.

—పి. ఆర్.



శ్రీశైలం ప్రాజెక్టు పాలంగాన్ని గవర్నర్ శ్రీ వోబులరెడ్డి ఈమధ్య దర్శించిన దృశ్యం

కిసాన్ నగర్ బ్యాంకులో నిధుల కైంకర్యం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 5 : నిజామాబాద్ జిల్లా కిసాన్ నగర్ (పోచంపాడు ప్రాజెక్టు హెడ్‌వర్క్స్)లో గల స్టేట్ బ్యాంకు ఆఫ్ హైదరాబాద్ వారి బ్రాంచీలో ధరావతుదారుల నిధుల కైంకర్యం గురించి సి. బి. ఐ. దర్యాప్తు చేస్తున్నట్లు ఆర్థిక మంత్రి శ్రీ పీడతల రంగారెడ్డి నేడు శాసనసభలో తెలియజేశారు.

శ్రీ ఎం. నారాయణరెడ్డి (కాం.) మరొక అయిదుగురు ప్రతిపాదించిన సావధాన తీర్మానంపై మంత్రి ఒక ప్రకటన చేస్తూ ఆ బ్రాంచీలో సొమ్ము దాచుకున్న ఖాతాదారులకు అసౌకర్యం కలుగకుండా చూస్తామని బ్యాంకు యాజమాన్యం హామీ యిచ్చిందని, అన్నారు. ఆ బ్యాంకు రాష్ట్ర ప్రభుత్వ నియంత్రణ క్రింద లేనందున రాష్ట్రప్రభుత్వం ఏమీ చర్యలు తీసుకోలేదని అన్నారు. బ్యాంకు ఉద్యోగి ఒకరు అవకతవకలు జరిపి దొంగ సంతకాలు చేసి డబ్బు దుర్వినియోగం చేశారని, ఆ విషయం దర్యాప్తు జర్గుతున్నదని ఆర్థిక మంత్రి వివరించారు.

అంతకుముందు శ్రీ నారాయణరెడ్డి మాట్లాడుతూ కిసాన్‌నగర్‌లోని హైదరాబాద్ స్టేట్ బ్యాంకు శాఖ సబ్ ట్రెజరీగా కూడా వినియోగించబడుతున్నదని భూసేకరణలో పరిహారం పొందిన రైతులు తమ నిధులను అందులో దాచుకున్నారని చెప్పారు. సొమ్ము దాచుకున్నవారు మోసానికి గురి అయ్యారని శ్రీ నారాయణ ఫిర్యాదు చేశారు.

రైలురోడ్డు వంతెనపై రాకపోకల నిలుపుదల

రాజమండ్రి, మార్చి 5 : రాజమండ్రి వద్ద గోదావరిపై గల రైలురోడ్డు వంతెనపై ప్రయాణికుల రాక పోకలు ఈ నెల 19 నుండి 26 ఉదయం 6 గం. వరకు నిలుపుదల చేస్తారు. ఏవో కొన్ని సాంకేతిక పరిశీలనలు జరుపవలసి ఉంది.

ఈజిప్టు, ఇజ్రాయల్ శాంతి ఒప్పందం : వచ్చే వారంలో సంతకాలు

కైరో, మార్చి 5 : ఈజిప్టు ఇజ్రాయెల్ మధ్య రెండు సంవత్సరాల శాంతి ఒప్పందం షరతులపై సూత్రాలంగా అంగీకారం ఏర్పడింది. ఈ ఒప్పందంపై వచ్చే వారం సంతకాలుజరుగుతాయి, అని నిన్న ఇక్కడ ఆరబ్బు వర్గాలు తెలియ చేసినై.

ఈ ఒప్పందంలో సూయజు కాల్వను తిరిగితెరవటం, ఇజ్రాయెల్‌వారికలను స్వేచ్ఛగా సూయజు కాల్వగుండా వెళ్లేందుకు అనుమతించడం ప్రధానాంశంగా ఉన్నది. ఒప్పందం ప్రకారం సినాయ్ ప్రాంతం నుంచి ఇజ్రాయిలీలు ఉపసంహరింపకొని, గిడ్డి, మిత్లా కనుమలను ఈజిప్టు వారి ఆధీనం చేస్తారు. ఆబూరుదీస్ చమురు గనులు కూడా ఈజిప్టు ఆధీనం క్రిందికి రాగలవు. ఈజిప్టు రెండేండ్ల పాటు సైనిక చర్యలకు దిగకుండా ఉండేందుకు కట్టుబడి ఉంటుంది.

ఒప్పందం చాలా ప్రముఖమైనదని యీ వర్గాలు పేర్కొన్నవి. అమెరికా విదేశాంగ మంత్రి హెన్రీకిసింజర్ మధ్యప్రాచ్య పర్యటనకు వచ్చినప్పుడు యీ ఒప్పందంపై సంతకాలు జరుగుతాయి.

సినాయ్‌లో సమితి అత్యవసర సైన్యాల ఉనికికి సంబంధించి, వివరాలు రూపొందించవలసి ఉందిగాని, ఆ విషయంలో సూత్రాలమైన అంగీకారం ఇప్పటికే కుదిరింది.

కొన్ని క్లాజులపై ఇజ్రాయెల్, ఈజిప్టులు సంతకాలు చేస్తాయి. రెండు సంవత్సరాల దాకా సైనిక చర్యకు దిగబోమనే క్లాజుపై ఈజిప్టు అమెరికాలు సంతకాలు చేస్తాయి.

ఈ ఒప్పందాన్ని, "సైనిక చర్యల తాత్కాలిక విరమణ ఒప్పందం" అని అధికారయుతంగా పేర్కొనబడగలదని కైరో వర్గాలు తెలియజేశాయి.

లండన్, మార్చి 5 : ప్రముఖ చలనచిత్ర నటుడు చార్లీచాప్లిన్‌కు 'సర్' బిరుదాన్ని నిన్న ఎలిజబెత్ రాణి ఒకప్రత్యేక ఉత్సవంలో బహూకరించారు.

జనసంఘ్ సూచన : లోక్‌దల్ హర్షం

న్యూఢిల్లీ, మార్చి 5 : పార్లమెంటులో ప్రతిపక్షాలు సమిష్టి సరంగా పని చేయాలని జనసంఘం చేసిన సూచనకు హరియాణా లోక్‌దల్ హర్షం తెలుపుతూ ఇందుకురామి సిద్ధంగా ఉన్నట్లు వెల్లడి చేసింది.

లోక్‌దల్ ప్రధాన కార్యదర్శి శ్రీ పిలూ మోడీ ఒక ప్రకటన చేస్తూ, దేశంలోని అన్ని జాతీయ, ప్రజాస్వామ్య శక్తుల సహకరణకు ఇది ప్రథమ నిర్మాణాత్మక చర్య అని పేర్కొన్నారు. పార్లమెంటులో కొత్త వర్గంలో చేరవలసిందని జాతీయ, ప్రజాస్వామ్యపార్టీలకు ఆయన విజ్ఞప్తి చేశారు.

రాశిఫలం

6-3-1975 గురువారం

శక. సం. 1896 ప్లవనామ సంవత్సరం 15

★ మేషం : మీ కార్యక్రమాల్లో అనుకూలమైన మార్పులు రాగలవు. రావలసిన డబ్బు అందుతుంది.

★ వృషభం : అన్ని వ్యవహారాల్లోను చికాకులు ఏర్పడతాయి. అనవసరమైన వ్యయం చేస్తారు.

★ మిథునం : భాగస్వాములతో కలిసి చేసే వ్యాపారాలు బాగుంటాయి. కుటుంబ సంతోషం అభివృద్ధి అవుతుంది.

★ కర్కాటకం : అనవసరమైన సందేహాలు కలుగుతాయి. సాటివారితో వాద ప్రతివాదాలు తగవు.

★ సింహం : మీ ప్రయత్నాలు సులువుగా నెలవేరతాయి. సంతానానికి సౌఖ్య సంతోషాలు లభిస్తాయి.

★ కన్య : మీ మంచితనమే మీకు యిబ్బందిని కలిగిస్తుంది. దైవ కార్యాలు నెరవేరతాయి.

★ తుల : అధికారులవలన జరగవలసిన వ్యవహారాలు బాగుంటాయి. సాహసిక వ్యవహారాలు లాభిస్తాయి.

★ వృశ్చికం : రావలసిన డబ్బు సమయానికి అందుతుంది. కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి.

★ ధనుస్సు: వృత్తి వ్యాపారాలు అనుకూలంగా ఉంటాయి. విలాస వస్తువులు కొంటారు.

★ మకరం : లాభం రావలసిన వ్యవహారాల్లోల్లోనే నష్టం రాగలదు. ప్రయాణాల్లో శ్రమ కలుగుతుంది.

★ కుంభం : మీరు యిదివరకు చేసిన ప్రయత్నాలు ఫలిస్తాయి. ఆర్థిక వ్యవహారాలు బాగుంటాయి.

★ మీనం : మీకంటే పెద్దవారు కూడా మీ సహకారాన్ని కోరవలసివస్తుంది. ఆరోగ్యం బాగుంటుంది.

—మహేష్

చిత్ర విచిత్రం

రెండు చిత్రాల నాయకుడు

శ. సి. సి. సమాఖ్య నిర్వహించిన అనేకానేక నాటక నాటికలలో ప్రాముఖ్యత ఉన్న పాత్రలను పోషించిన యీతడిపేరు హరిబాబు.

"జ్వాల, అరణి, పిడికిటితెరలు, పులికిక్కిట్టె ముద్దగు వాటిలో బాగా నటించినట్టు యితనాడి నిపుణులు చెప్పారు.

వైజి ఆనుభవం వున్న యీ హరిబాబుకు, చక్రపాణి మూవీస్ అధినేత జయరామిరెడ్డి తనిర్మించిన చిత్రం "మా యింటి దేవుడు" లో డాక్టర్‌పాత్ర నివ్వడం జరిగింది. ప్రేమించి పెళ్లి చేసుకున్న భార్యను, తల్లి అధికార దుర్వినియోగ ఫలితంగా వెళ్లగొట్టి, నిజం తెలిసి అర్థాంగిని దక్కించుకునే ప్రయత్నంలో కళ్లు పోగొట్టుకుని పరితపించే పాత్రను హరిబాబు చక్కగా నిర్వహించినట్టు, చిత్రదర్శకుడు బి. వి. ప్రసాద్, రచయిత పేరాల సుబ్రహ్మణ్యం, సహకార దర్శకుడు సాగర్‌రెడ్డి చెప్పారు.

పబ్లిసిటీ ఈశ్వర్ దర్శకత్వంలో నిర్మితమైన "అయినవాళ్లు" చిత్రంలో పల్లెటూరి యువకుడి పాత్రను సామర్థ్యంగా పోషించినట్టు తెలుస్తూంది. ఈ రెండు చిత్రాల తరువాత యీ నటుడు బిజీకాగలడు.

సంక్షిప్త వార్తలు

మురికిపూడి

చీరాలకు సమీపంలోని మురికిపూడి లోగల శ్రీమతి కందిమళ్ళ కారదాంబ పరిషత్ ఉన్నత పాఠశాల రజతోత్సవాలు జరిగాయి కుర్తాళం పీఠాధిపతులు శ్రీ త్రివిక్రమానంద భారతిస్వామి వారు విద్యార్థులకు హితవు చెప్పారు

మాజీమంత్రి శ్రీ పి హెచ్ వి ఎస్ పి మూర్తిరాజు అధ్యక్షతన జరిగిన సభలో విద్యార్థులు ఆందోళనలో పాల్గొనరాదన్నారు భవనాలు లేనిపాఠశాలల దుస్థితిని శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య వివరించారు

తెలుగు వ్యవహార భాషగా అన్ని అధికార స్థాయిలలో ఉండాలని శ్రీ ఎన్ జి రంగా కోరారు

శాసనమండలి సభ్యురాలు శ్రీమతి కొండా పార్వతిదేవి సావెనీర్‌ను విడుదల చేశారు శ్రీయుత లు పాతూరి నాగభూషణం, పి కోటేశ్వరరావు, యార్లగడ్డ రంగనాయకులు చౌదరి ఎన్ రాజగోపాలరావు ప్రసంగించారు

శ్రీ కె బుచ్చయ్య స్వాగతం చెప్పారు. శ్రీ మదనమోహనరావు వందన సమర్పణ చేశారు

నల్లగొండ

శ్రీ కొడాటి నారాయణరావు షష్టిపూర్తి సందర్భంగా నల్లగొండజిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యాన జిల్లా కేంద్ర గ్రంథాలయములో ఘనంగా సన్మానం చేశారు

శ్రీ కె వి రెడ్డి స్వాగతం చెప్పారు గ్రంథాలయ శాఖ డైరెక్టరు శ్రీ ఎన్ రామకృష్ణయ్య ఉత్సవ సభకు అధ్యక్షత వహించారు

శ్రీ నారాయణరావు తమకు జరిపిన సన్మానానికి ఉచిత రీతిని సమాధానం చెప్పారు

శ్రీ నారాయణరావుకు మానవస్త్రాలు సమర్పించారు. శ్రీ జి. నారపరెడ్డి సన్మాన పత్రాన్ని చదివి అందజేశారు శ్రీయుతులు పి. వి. రంగారావు, పాగా పుల్లారెడ్డి, టి సత్యనారాయణశర్మ, ప్రసంగించారు శ్రీ కె చంద్రమవ్వళ్లి వందన సమర్పణ చేశారు

నాగులవరం

వినుకొండ పంచాయితీ సమితిలోని నాగులవరంలో జయంతి కానీక ప్రారంభోత్సవం జరిగింది. సమితి అధ్యక్షుడు శ్రీ భవనం పుల్లారెడ్డి ప్రారంభోత్సవం చేశారు హరిజన వాడలో హరిజన దినోత్సవం జరిగింది ఆటల పోటీలు నిర్వహించారు.

ఉత్సవ సభకు శ్రీ భవనం పుల్లారెడ్డి అధ్యక్షత వహించారు.

ఇంజనీరింగ్ సూపర్వైజర్ శ్రీ ఎన్. శాంతయ్య, శ్రీ జి. ఎస్. ఆర్. ఆంజనేయులు ప్రసంగించారు. సర్పంచ్ శ్రీ కె. అబ్బిరెడ్డి బహుమతి ప్రదానం చేశారు.

శ్రీ ఎన్. వెంకటసుబ్బయ్య వందన సమర్పణ చేశారు.

బలిఘట్టం

బలిఘట్టంలో శ్రీ శ్రీనివాస కొబ్బరి నూనె రోటరీకి సబ్‌కలెక్టరు శ్రీ డి. మురళీకృష్ణ శంకుస్థాపన చేశారు. విద్యావంతుడయిన నిరుద్యోగి శ్రీ ఎం. రామారావు యీ రోటరీని ప్రారంభిస్తున్నారు. సర్వీసట్రస్టు స్టేట్‌బ్యాంకు వారు ఆర్థిక సహాయం చేసారు.

విస్తరణాధికారి శ్రీ ఐ. గురుమూర్తి పథకం వివరాలను తెలియజేశారు. పరిశ్రమల శాఖవారు ఋణంగా రు. 12 వేలు యిచ్చారు. అభ్యర్థి యి. 1200 డిపాజిట్ చేశారు. స్టేట్‌బ్యాంకు వారు రు. 10 వేలు ఋణం యివ్వవలసివారు.

కందుకూరు

ఒంగోలు జిల్లా కందుకూరులోని టి. ఆర్. ఆర్. ప్రభుత్వ కళాశాల శాశ్వత భవనాల నిర్మాణానికి విద్యాశాఖ డైరెక్టరు సమర్పించిన ప్లాన్లు, అంచనాలను రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించింది. రు. 5 లక్షలు మంజూరు చేశారు. ఈ మార్చి 31 లోగా లక్ష రూపాయలు ఖర్చు చేస్తున్నారని తెలుస్తున్నది.

విద్యుత్‌బోర్డు సెక్యూరిటీ గార్డులు

కర్నూలు, మార్చి 5 : ప్రజలకు ఎలాంటి అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా సాగేట్లు చూడడం కూడా సెక్యూరిటీగార్డుల బాధ్యత అని రాష్ట్ర విద్యుత్‌బోర్డు సభ్యుడు శ్రీ కె. ఆర్. అయ్యర్ చెప్పారు. రాష్ట్ర విద్యుత్‌బోర్డు సెక్యూరిటీగార్డుల పాసింగ్ అవుట్ పెరేడ్ సందర్భంగా ఆయన ప్రసంగించారు. విద్యుత్‌బోర్డుకు గస్తీ దళం ఉండవలసినఆవశ్యకతను శ్రీఅయ్యర్ వివరించారు.

విద్యుత్‌బోర్డు టెకికల్ మెంబరు శ్రీ డి. రామారావు అధ్యక్షత వహించారు. సేవాభావంతో పని చేయాలన్నారు. ఏ ఏ సెక్యూరిటీ అధికారి శ్రీ ఎస్. రాధాకృష్ణమూర్తిస్వాగతం చెప్పారు.

హైదరాబాద్, కర్నూలులో 300మంది గార్డులకు శిక్షణ యిచ్చారన్నారు. కర్నూలులో 143 మంది గార్డులు శిక్షణ పూర్తి చేశారని వీరిలో 13 మంది పట్టభద్రులు 35 మంది ఇంటర్మీడియెట్‌లు ఉన్నారనిఅన్నారు

మత్స్య పారిశ్రామికుల సమస్యలు

ఆర్యా ! ఆంధ్రప్రదేశ్‌లోగల సుమారు ముప్పది లక్షల జెస్లలు, అగ్నికుల క్షత్రియులు, వాడబల్జీలు, వోడులు,కిండ్రపాలు కావుడులు, బొలర్లు మొదలుగాగల మత్స్య పారిశ్రామికులు ఆర్థిక, సాంఘిక, పారిశ్రామిక విద్య, రాజకీయ రంగములలో పూర్తిగా వెనుకబడి యున్నారు. వీరు తీర ప్రాంతములలో అటవిక జనులకంటె అత్యంత హీనంగా జీవించుచున్నారు. స్వాతంత్ర్యం సిద్ధించి మూడు దశాబ్దములు ముగియుచున్నా భారత ప్రభుత్వం అనేక జాతులవారి అభ్యున్నతికై కృషిచేయుచున్నదే కాని, ఈ తీరప్రాంత ప్రజల ఆర్థిక, సాంఘిక, విద్యా, విషయములపై గిక్కింత శ్రద్ధ వహించుటలేదు. ఈ సమాజములో నూటికి ఇరువురే అక్షరాస్యులు. వీరు హరిజన, గిరిజనులకంటే అన్ని విధముల వెనుకబడియున్నారు. విద్యా మానవునికి మూడవనేత్రమని పెద్దలనుడి, గాని, దరిద్రనారాణులగు వీరు చదువుకొనుటకు శక్తిచాలక, ప్రభుత్వ సహకారములేక, అజ్ఞానాంబుధిలో తేలియాడుచున్నారు. ఈ తెగలో విద్యావంతులుంటే, ఉద్యోగముల కెగబ్రాకక, శాస్త్రీయ దృక్పథముతో, సముద్రములో విశేషమైన మత్స్యరాసులు సమకూర్చి దేశమునకు ఆర్థికంగా సహకరించగలరు. అస్థాగతితోయున్న ఈ సమాజమును ఒరిస్సా మత్స్య పారిశ్రామికుల రీతి షెడ్యూల్డు తెగగా గుర్తించమని సుమారు ఇరువదేండ్లుగా ప్రయత్నించుచున్నారు. కాని ఈ ప్రయత్నములు సఫలీకృతం కాలేదు. ప్రభుత్వం వెంటనే యీ పని గురుతర బాధ్యతతో సాధించాలి.

రెండవ ప్రపంచయుద్ధంలోపతనమైపోయిన జపాను, ఈనాడు పీఠిసంపదలతో, దేశంగా ప్రపంచంలో గురి ఎఱుడిన దంటే, ఆ ప్రభుత్వం జరిపిన నిరంతర నిర్విరామ కృషియేకదా ! గాన, భారత ప్రభుత్వంవారు తీర ప్రాంతములలో అచ్చటచ్చట "ఫిష్‌ఫింగ్ హార్బర్లు" స్థాపించినచో రోట్లాది రూపాయల బంగారతరాసులు లభించి దేశంలో ఆహార కొరత నివృత్తి కాగలుగదా ! మరియు నేలాది ప్రజలకు దీనస్థితి కలిగి దేశంలో నిరుద్యోగ సమస్య నిర్మూలనమగుతుంది. తద్వారా ప్రసిద్ధమైన కళింగ పట్నంలో ఒక ఫిష్‌ఫింగ్ హార్బరు నెలకొల్పగోర్దన.

శ్రీకాకుళంజిల్లాలో 103 తీర ప్రాంత గ్రామములున్నవి. సదరు గ్రామాదులలో సమారు 90 గ్రామములకు ఎవ్విధమైన రవాణా సౌకర్యములులేవు. ఈ గ్రామములు ఉప్పు నీటి కయ్యల చేతను,లేక రోడ్లు చాలా దూరంగానుండుటచేతను, తతిమా ప్రపంచంతో ఎవ్విధమైన సంబంధములేక వేరుచేయబడినట్లున్నవి. వర్షాకాలములో వీరి అగచాట్లు వేరే చెప్పనవసరములేదు. వైద్య సహాయము సకాలములో అందక అనేక మంది, ముఖ్యంగా గర్భిణి స్త్రీలు అకాల మరణములకు గురియగుచున్నారు. కావున ప్రభుత్వంవారు తీర ప్రాంత గ్రామములకు మెయిన్‌రోడ్లలో కలుపుతూ, రోడ్లు వేయించి, అవసరమగు గ్రామములందు "చలన వైద్యాలయములు" (మొబైల్ ఆస్పత్రులు) ఏర్పరుచుట, నిర్బంధ ప్రాథమిక విద్యావిధానము అమలుచేసి అశ్రమ పాఠశాలలు నెలకొల్పుట, తీరప్రాంతములకు సంబంధించిన విద్య, వైద్యం, రవాణా మొదలగు సదుపాయములు, ఫిష్ రీస్ సంక్షేమ కార్యక్రమములన్ని ఈ ఫిష్ రీస్ డిపార్టుమెంటువారి ఆధ్వర్యముననే పడిపించుట, మధ్యవర్తుల, ఋణదాతల బారి నుండి తప్పించుటకు కోట్లాది విదేశద్రవ్య సంపాదన మొనర్చుచున్న రెయ్యల వ్యాపారము ప్రభుత్వమే "ఫిష్ రీస్ కార్పొరేషను"ను నెలకొల్పి కొనుగోలుచేయుట.

ప్రభుత్వంవారు రాకెనాడలో తయారుచేసిన, మిక్కిలి పెద్దదైన, అధిక విలువైన, మరబోటులను, శిక్షణ పొందిన వారికి మాత్రమే ఇచ్చుచున్నారు. ఈ రకపు బోట్లతో వేటాడుటకు హార్బర్లు కావలెను. అందుకనువుగాబోట్లు సుతయారు చేయుటకు బారువా, కళింగపట్నం, భీమునిపట్నం, విశాఖపట్నం, మొదలగు చోట్లలో "బోట్ బిల్డింగుయార్డు"లను నియమించి, రాష్ట్రపేరేషనుద్వారా, వాయిదాల పద్ధతిని వేటగాండ్రకు ఇచ్చుట యిందుకు తగు కృషి జరుపుటకు ఫిష్‌రీస్ డిపార్టుమెంటువారు సహాయపడుచేయుట, దేశమునకు మొత్తాన్ని ఆదాయమగు విధముగా ఆ పరిశ్రమ అభివృద్ధి పరచుట, ఆ పరిశ్రమలో పనిచేయు కార్మికులకు సరియైన వేతనములు, పనిచే

75 రోజులు ! 50 క్షేత్రములు !! 12 వేలకిలోమీటర్లు
కాశీ, గయ, ప్రయాగ, బదరీ, కేదార, నేపాల్, కాశ్మీర్, పంచద్వారకలు —ద్వాదశజ్యోతిర్లింగదర్శనం,శ్రీపూర్, అబూపర్వతము, రామేశ్వరం,కన్యాకుమారీ, మధుర, శ్రీరంగం.

సంపూర్ణ ఉత్తరదేశ యాత్ర

8-5-75 మద్రాసు, 9-5-75 నుంచి ఒంగోలునుంచి
స్పెషల్ సీపర్ క్యారేజీలలో యాత్ర ప్రారంభము

ఈ యాత్ర ఒంగోలుజిల్లా పరిసరాలూక గ్రామప్రాంతీయులకు తక్కువవార్జీలతో, మంచి భోజన సమాకూరుములతో అందరు పాల్గొనుటకు వీలుగా యాత్ర ఏర్పాటు గావింపబడుచున్నాము.

బదరీ-కాశ్మీర్-నేపాల్ - కేదార్ యాత్రలకు బస్సు చార్జీలు, బ్రాడ్‌గేజి, మీటర్‌గేజి రైలుచార్జీలు, రెండుపూటల భోజనములతో మనిషికి బెర్తు 1కి రు. 1385.

అడ్వాన్సు సొమ్ము సీటు 1కి రు 200/ చెల్లించి పేరు నమోదు పర్చుకోగలరు.

వివరములకు, సొమ్ము చెల్లించుటకు:—శ్రీ మెర్చగవర్తీ తా ప్రార్థనామండలి, కార్యదర్శి, కె. వెంకటేశ్వర్లు, బజారువీధి, ఒంగోలు (ఆంధ్ర)

ఇతరవివరములకు:—పి. వి.రామలింగశర్మ, 25, శింగరాచారివీధి, మద్రాసు—600005



స్టార్టరు కాంటాక్టులను ఎప్పుడు మార్చాలి?

క్రొత్తలో స్టార్టరు కాంటాక్టులు నున్నగా ఉంటాయి. కొంత కాలము పోయేక వాడుకలో వాటి పైభాగముల మీద చిన్న చిన్న గంట్లు ఏర్పడతాయి. దాని వలన ఏమీ నష్టము లేదు. కాంటాక్టులు వనిచేయడములో తేడా లేదు కనుక వాటిని అరగదీయడము, లేక మనువు చేయడము చేయకూడదు. కాని కాంటాక్టుల పైభాగము అంతా అరిగిపోతే మాత్రము వాటిని మార్చి క్రొత్త వాటిని పెట్టాలి. స్టార్టరు కాంటాక్టులు విడి భాగములుగా ఎల్ & టి స్టాకిస్టుల వద్ద లభిస్తున్నాయి.

ఏదైనా సహాయము కావలసి దయచేసి ఎల్ & టి స్టాకిస్టును లేక ఎల్ & టి ఆఫీసును సంప్రదించండి.

సాటిలేని సర్వీసుకు మేటియైనది-ఎల్ & టి.

CONTROL POWER WITH L&T Switchgear

స్విచ్‌గియర్ డివిజన్.
లార్సెన్ అండ్ టూబ్రో లిమిటెడ్
పి.బి. బాక్స్ నెం. 8922, బొంబాయి 72. పి.బి. బాక్స్ నెం. 328, న్యూ ఢిల్లీ 1. పి.బి. బాక్స్ నెం. 619, కలకత్తా 16. పోస్ట్ బ్యాగ్ 6247, మద్రాసు 2.

LT/3509

అధికారము పొందిన స్టాకిస్టులు : ★ విజయవాడ : శేఖర్ అండ్ రావ్ ★ సికింద్రాబాద్ : యునైటెడ్ ఆగ్రో ఇంజనీరింగు(ప్రైవేటు)లిమిటెడ్ ★అనంతపూరు శ్రీరామ్ మోటారు అండ్ జనరల్ స్టోర్సు ★ కాకినాడ: సోనుగో (ఇండియా)ఇండస్ట్రీస్ ★ విశాఖపట్నం:రేడియో అండ్ ఎలెక్ట్రికల్స్ ★నెల్లూరు: జి.రామకృష్ణయ్య&కంపెనీ

ప్రజాస్వామ్యరక్షణ: కాంగ్రెస్ నాయకులకు జె. పి. సూచన

న్యూఢిల్లీ, మార్చి 5 : శ్రీ మోహన్ ధారియా రాజీనామావల్ల ఉత్పన్నమయిన సమస్య, శ్రీ ధారియా క్రమశిక్షణా రహిత గానులేక అవిధేయతతో వ్యవహరించారా, లేదా? అన్నది కాదని, ప్రస్తుత నాయకత్వం కింద కాంగ్రెస్ ప్రజాస్వామ్య పార్టీగా పరిరక్షింపబడగలదా? కాంగ్రెసు చేతులలో భారతీయ ప్రజాస్వామ్యం భద్రంగా ఉన్నదా అన్నది సమస్య అని శ్రీ జయప్రకాశ్‌నారాయణ్ నిన్న యిక్కడ అన్నారు.

శ్రీ నారాయణ్ ఇంకా ఇలా అన్నారు : 1971, 1972లో తన ఎన్నికల ప్రణాళికలో కాంగ్రెసు సూచించిన సమస్యలపై గట్టి కృషి చేయాలని బాపూటంగా పట్టుబట్టడం శ్రీ ధారియా చేసిన తప్పు. బిహార్ ఉద్యమంలో ప్రస్తావించబడిన పెక్కు సమస్యలు, లోగడ కాంగ్రెస్ వాగ్దానం చేసినటువంటివే నన్న విషయం గుర్తు చేయడం ఆయన చేసిన రెండవ తప్పు. ఆయన పార్లమెంటరీ ప్రతిపక్షంలోను, నాతోను చర్చలు జరపాలని సూచిస్తూ వచ్చారు. ఈ విధంగా చేయడంలో కూడా ఆయన కొద్ది రోజుల క్రితం, ప్రతిపక్షాలతో వివిధ సమస్యలపై చర్చలకు తాను సిద్ధమేనని, పార్లమెంటులో ప్రధాని చేసిన ప్రకటనకు అనుగుణంగానే తన సూచన చేశారు.

"శ్రీ ధారియాను మంత్రివర్గం నుంచి తొలగించడం ద్వారా ప్రధానమంత్రి, ప్రతిపక్షాలతో చర్చలు జరపాలన్న తన వాంఛ ఎంతటి శుష్కమైనదీ, ప్రజాస్వామ్య రాజకీయ పక్షమైన కాంగ్రెస్‌ను ధ్వంసం చేయడానికి ఆమె ఎంతగా పూనిక వహించి ఉన్నదీ, స్పష్టం చేశారు.

"ఈ తరుణంలో శ్రీ జగజీవనరామ్, శ్రీ వై. బి. చవాన్ వంటి ప్రముఖ కాంగ్రెస్ నాయకులకు ప్రత్యేక బాధ్యత ఉన్నది. వీరు కాంగ్రెసు పార్టీ సంప్రదాయక విలువలను విశ్వసించే ఇతర నాయకులు, కిష్ట తరుణంలో ఒక దారి చూపగలరని ప్రజలు భావిస్తున్నారు".

—:o:—

రాష్ట్ర శాసనసభకు సోషలిస్టుల యాత్ర

హైదరాబాద్, మార్చి 6 : శ్రీ జయప్రకాశ్‌నారాయన్ నాయకత్వాన శనివారం పార్లమెంటు భవనం వద్దకు సాగే ప్రజాయాత్రతోపాటు, ఆ రోజునే సోషలిస్టు పార్టీ సోషలిస్టు విద్యార్థి యూనియన్‌ల వారు ఉదయం 10 గం. లకు రాష్ట్ర శాసనసభకు యాత్ర జరుపదలచారు.

ఆబీడ్స్ రోడ్డు సమీపంలోని ఫిరోజ్ గాంధి పార్కు వద్ద నుంచి ఈ పూరేగింపు ప్రారంభమయి, ఆయిదు కిలో మీటర్ల దూరం సాగి శాసనసభ భవనం వద్దకు వచ్చి ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావుగారికి నివేదిక సమర్పిస్తుంది. దేశ రక్షణ చట్టం, ఆంతరంగిక భద్రతా చట్టాల రద్దు, ఆర్థిక పరిస్థితి తొలగింపు, ఎన్నికలు, విద్యా విధానంలో సంస్కరణలు, వేతనాల స్తంభన చట్టం రద్దు రూపాయికి కిలో బియ్యం అమ్మకం, అవినీతి నిర్మూలన వగైరా అంశాలు ఈ నివేదికలో ఉండగలవని సోషలిస్టుపార్టీ ప్రకటించింది.

ఏర్పాటు చేయబోయే కార్పొరేషనులలో ప్రతిపక్షాలకు స్థానం

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 5 : భవిష్యత్తులో పెట్టబోయే కార్పొరేషనులలో ప్రతిపక్షాలకు ప్రాతినిధ్యం కల్పించే విషయం పరిశీలిస్తామని ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు నిన్న శాసనసభలో హామీ యిచ్చారు.

ప్రశ్నోత్తరాల సమయంలో రాష్ట్ర నీటిపారుదల అభివృద్ధి సంస్థ గురించివచ్చిన ప్రశ్న సందర్భంలో శ్రీ మందపాటి నాగిరెడ్డి (కం) శ్రీ వంకా సత్యనారాయణ (కం) చేసిన ఉప ప్రశ్నలకు జవాబుగా ముఖ్యమంత్రి జోక్యం చేసుకుని పై విషయం చెప్పారు.

ప్రధాన ప్రశ్నకు జవాబు చెప్పిన మధ్య తరహా నీటిపారుదల శాఖ మంత్రి శ్రీ వాసిరెడ్డి కృష్ణమూర్తినాయుడు నీటిపారుదల సంస్థలో ముగ్గురు కాంగ్రెసు శాసన సభ్యులతో సహా డైరెక్టరులుగా ఉన్నవారి పేరులు వినిపించాయి.

ప్రతిపక్ష సభ్యులకు ప్రాతినిధ్యం ఇవ్వరాదని నిషేధంలేదని, మూడు వందలమంది సభ్యులలో ముగ్గురికి ఇవ్వడం అప్పుడే జరిగిందని అన్నారు.

శ్రీ వంకా మీలో ఉండే తగాదాలు బయటపడితే తప్ప రహస్యాలు ఏవీ బయటకు రావు. అందువల్ల ప్రతిపక్షాలకు కూడా స్థానం కల్పించాలి. ఇది ప్రజాస్వామ్య పద్ధతి.

ముఖ్యమంత్రి : ముందు ముందు తప్పకుండా ఈ విషయాన్ని ఆలోచిస్తాము.

—:o:—

చెరకు ధర: ముఖ్యమంత్రి హామీ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, మార్చి 5 : ప్రయివేటు చక్కెర మిల్లులవారు చెరకు ఉత్పత్తిదారులకు సహకార చక్కెర మిల్లులతోపాటు చెరకుకు ప్రభుత్వ ధర టన్నుకు రూ 120 చొప్పున చెల్లించడానికి నిరాకరిస్తున్నారు.

1974—75లో మార్కెట్‌కు విడుదల అయ్యే చక్కెరశాతం ధరలో 66 శాతం ఇచ్చేందుకు అంగీకరించడంలేదు. రాష్ట్ర చెరకు ఉత్పత్తిదారుల సంఘాధ్యక్షుడు శ్రీఎం. నారాయణరెడ్డి, ఉపాధ్యక్షుడు శ్రీ మల్లెల పద్మనాభరావు కార్యదర్శి శ్రీ ఎం. భావనారి నాయకత్వాన ఒక ప్రతినిధివర్గం నేడు ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావును కలసుకొని పై విషయాలను విన్నవించారు. సామర్లకోట చక్కెర కర్మాగారం టన్నుకు రూ98 మాత్రమే చెల్లిస్తాందని తెలియజేశారు.

ప్రస్తుత శాసనసభ సమావేశంలోపే ప్రభుత్వ నిర్ణయాన్ని అమలు జరిపేందుకు వీలుగా చట్టం తీసుకొని రావడం జరుగుతోందని, ఆ విధంగా 1974—75లో ప్రభుత్వ ధరను చక్కెర కర్మాగారాలు చెల్లించేటట్లు చూడగలమని, ఈ విషయంలో ఎవరికీ సందేహం అవసరంలేదని ముఖ్యమంత్రి వారికి హామీ యిచ్చారు. చక్కెర అధికోత్పత్తికి తోడ్పడవలసిందిగా చెరకు ఉత్పత్తిదారులకు ఆయన విజ్ఞప్తి చేశారు.

—:o:—

గుడివాడ చరిత్ర ప్రచురణకు నిర్ణయం

గుడివాడ, మార్చి 5: ప్రపంచ తెలుగు మహాసభల సందర్భంగా గుడివాడ పట్టణ చారిత్రిక, సాంస్కృతిక సమగ్ర చరిత్రను ప్రచురించాలని మొన్న శనివారం మున్సిపల్ కౌన్సిల్ హాలులో జరిగిన సమావేశంలో తీర్మానించారు. శ్రీయుతులు వేదం రామప్రభు, కె. శ్రీనివాసమూర్తి, కాకాని నరసింహారావు, త్రిపురనేని వెంకటేశ్వర్లుగార్లతో కమిటీని నియమించారు. డి. ఆర్. ఒ. శ్రీ ఎ. ఎస్. తివారి అధ్యక్షతవహించారు. తొలుత సాంస్కృతిక సంఘం కార్యదర్శి శ్రీ సి. ఎస్. రాజశేఖరన్ స్వాగతం చెప్పారు. శ్రీ త్రిపురనేని వెంకటేశం, శ్రీ సి. ఎస్. ఆర్. ఆంజనేయులు. శ్రీ పి. వి. నరసింహారావు ప్రభృతులు ప్రసంగించారు. (స్వ.వి)

తెలుగు సభల ప్రతినిధులకు ప్రయాణ సౌకర్యం

హైదరాబాద్, మార్చి 5 : 1975 ఏప్రిల్‌లో హైదరాబాద్‌లో జరుగనున్న తెలుగు మహాసభలకు పరిశీలకులుగాను, ప్రతినిధులుగాను వచ్చేవారికి వారు బయలుదేరే ప్రాంతాలనుంచి రానుపోను సగం చార్జీలకు ఆంధ్రప్రదేశ్ రోడ్డు రవాణా సంస్థ వారు తమ మార్గాలలో తీసుకువెడతారు. ఎక్స్‌ప్రెస్సు, మామూలు బస్సులకు ఈ రాయితీ సౌకర్యం వర్తిస్తుందని సమావేశం కార్యాలయంవారు నిదుదల చేసిన ప్రత్యేక ప్రకటన పేర్కొంటున్నది. ప్రతినిధులకు పరిశీలకులకు రిజర్వేషన్ విషయంలో కూడా సౌకర్యం యిస్తారు.

సెలు రు. 1800 లకు పైబడి అర్హత గల ప్రతినిధులకు కన్సెషన్ ఇవ్వడానికి రైల్వేశాఖ అంగీకరించింది.

తెలుగు మహాసభల కార్యదర్శులతో అవసరమైన సంప్రదింపులు జరిపితే చార్జీలో రాయితీ యిస్తారు.

Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao at the Andhra Patrika Press, Gandhinagar, Vijayawada-3. Editor: S. Radha Krishna, Vijayawada.
Phones: 75667 & 75226.

ఏలూరు సి. ఆర్. రెడ్డి కళాశాలలో విద్యాగోష్ఠి

ఏలూరు, మార్చి 5 : సర్ కట్టమంచి రామలింగారెడ్డి కళాశాల రజతోత్సవాల సందర్భంగా 'విద్యాగోష్ఠి' ఏర్పాటు చేయబడింది. విద్యార్థి నాయకుడు శ్రీ కె. నాగభూషణ రావు స్వాగతం పలికారు.

శ్రీ ముల్లంగి రామకృష్ణారెడ్డి అధ్యక్షత వహిస్తూ, పెకండరీ విద్యను ఒక ఏడాది తగ్గించివేయటంవల్ల, ఏడాదికాలంపాటు ఉచిత విద్య నభ్యసించే అవకాశాన్ని ప్రధానంగా గ్రామీణ ప్రాంతాలవారు నష్టపోతున్నారని పేర్కొన్నారు.

'ఆంధ్రపత్రిక' సహాయ సంపాదకులు శ్రీ వి. ఎ. నరసింహారావు ప్రసంగిస్తూ, నేడు నస్తున్న విద్యా సంస్కరణలు పరిపాలనా సౌలభ్యానికి పనికి వచ్చేవిత్తు, కళాశాలల్లో విద్యార్థులు, అధ్యాపకుల మధ్య సత్సంబంధాలను పెంపొందించేవిగా రూపొందటం లేదన్నారు. విద్యార్థిలోని వేదనను గుర్తించి వెలికితీసి మెరుగుపట్టగల పరిస్థితిని కల్పించలేని చట్టాలు చేయడంవలన ప్రయోజనం లేదని స్పష్టం చేశారు. నేటి విద్యా విధానంలోని 15 ఏండ్ల విద్యాభ్యాసం, మన పిల్లలకు కనీస ప్రయోజనాలను నెరవేర్చేవిగా లేవని వివరించారు.

రాష్ట్ర విద్యా పరిశోధనా శిక్షణామండలి డైరక్టరు శ్రీ ఐ. వి. చలపతిరావు, నేడు విద్యావిధానం, పునాదులలోనూ శిఖరాగ్రాలలో సైతం అస్థిరంగా తయారైందన్నారు. కళాశాలలు పెరుగుతున్నా బోధనా సౌకర్యాలు పెరగటం లేదన్నారు. ఇప్పటి లెక్చర్ విధానం స్థానే గ్రూపులవారీ ట్యుటోరియల్స్, గోష్ఠులద్వారా బోధన జరిగే విధానం, తరచు పరీక్షలు జరిగే విధానం రావాలన్నారు. సమగ్ర విద్యావిధానం ప్రయోజనాలను వివరించారు. శ్రీ వై. వి. కృష్ణారావు(విజయవాడ), సోషలిస్టు దేశాలో విద్యావిధానం ప్రయోజనాలను వివరిస్తూ, నేటి సమస్యలన్నింటికి సామాజిక పరిస్థితులేకారణమనీ, సోషలిస్టు సమాజంగా మారటం ఒక్కటే వీటికి పరిష్కారమార్గమనీ పేర్కొన్నారు. శ్రీ రాధాకృష్ణ వందన సమర్పణశాఖచేశారు. (స్వ.వి.)

కోదాడులో నేత్ర చికిత్సాశిబిరం

విజయవాడ, మార్చి 5 : కోదాడ ఎన్. ఎన్. కెనాల్స్ అతిథి గృహంవద్ద విజయవాడ లైన్సు క్లబ్‌వారు నేత్ర చికిత్సా శిబిరం ఏర్పాటు చేస్తారు.

ఏడురోజులుగా సాగే యీ శిబిరాన్ని నల్లగొండ జిల్లా కలెక్టరు శ్రీ పి. వి. విలియంస్ ప్రారంభిస్తారు. ఆపరేషన్ థియేటర్‌కు విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టరు ఆర్. గోవిందరాజులు ప్రారంభోత్సవం చేస్తారు.

మార్చి 14, 15 తేదీలలో నేత్ర పరీక్ష జరుగుతుందని లైన్సు క్లబ్ అధ్యక్షులు శ్రీ వి. ఎస్. ఆర్. శాస్త్రి చెప్పారు.

ప్రతిరోగికి అతని సహాయకునికి వారం రోజులు ఉచితభోజన వసతి క్లబ్‌వారు సమకూరుస్తారు. ఉచితంగా కంటి అద్దాలు యిస్తారు.

కోటప్పకొండలో యాగ నిర్వహణ పూర్తి

తెనాలి,మార్చి 5 : ధర్మ సంవర్ధన పరిషత్ (తెనాలి) వారిచే త్రికూటాచల క్షేత్రం (కోటప్పకొండ)లో శ్రీయాగ, అంబాయాగ, చండీయాగ, గీతాయాగ, మహారామయాగ, మహాసౌరయాగ, అభిషేక, హోమ, జపరుద్రయాగ త్రయములు ఫిబ్రవరి 21 నుండి 24వరకు జయప్రదంగా నిర్వహించబడినవి. (ఒ. వి)

కాశ్మీర్‌కు కేంద్ర శాసనాలు ఉపసంహరించే యత్నాలకు ప్రతిఘటన : జనసంఘ్ హెచ్చరిక

న్యూఢిల్లీ, మార్చి 5 : కాశ్మీర్‌పై ఇటీవల కుదిరిన ఒప్పందాన్ని భారతీయ జనసంఘం తీవ్రంగా విమర్శిస్తూ, కాశ్మీర్ రాష్ట్ర ముఖ్యమంత్రి షేఖ్ అబ్దుల్లా, ప్రధాన మంత్రిగా మార్పుడానికి లేక ఆ రాష్ట్రానికి వర్తించే కేంద్రశాసనాలు ఉపసంహరించడానికి చేసే యత్నాలను తాము ప్రతిఘటించగలమని కేంద్రానికి నోటీసు ఇచ్చింది.

రాజ్యాంగంలోని 370వ అధికరణాన్నిరద్దు చేయాలని, జమ్ము, కాశ్మీర్‌కు ప్రత్యేకరాజ్యాంగ ప్రతిపత్తిని రద్దు చేయాలని జనసంఘం మరోసభ నిన్న ఒక తీర్మానంలో కోరింది.

జనసంఘం సంస్థాపకుడు డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ అల్పాయుష్కం ఇచ్చేనని, దీనిని సాధించడం కోసం జనసంఘం తన పోరాటాన్ని కొనసాగించగలదని, జమ్మూ, కాశ్మీర్ భారత్‌లో అంతర్భాగం అయ్యేవరకు జనసంఘం తన పోరాటాన్ని విరమించబోదని ఆ తీర్మానం పేర్కొన్నది.

లోగడ షేక్ అధికారంలో ఉన్నప్పుడు జమ్ము, లడాక్ ప్రాంతాలపై చూపిన విచక్షణ విధానం ఇప్పటికీ కొనసాగుతున్నదని జనసంఘ ఈ తీర్మానంలో ఆలోచిస్తూ "ప్రాంతీయ అసమానతల" విషయమై గజేంద్ర గడ్కర్ నివేదికను అమలు జరపాలని కోరింది.

దేశ సమైక్యతకు ఏర్పడే ప్రమాదాన్ని గురించి బాగా ఆలోచించకుండా ప్రధానమంత్రి ఈ ఒప్పందాన్ని కుదుర్చుకున్నట్టు, తీర్మానాన్ని ప్రతిపాదించిన శ్రీ యశ్వదత్ శర్మ, బలపరిచిన శ్రీ కృష్ణమూర్తి ప్రభృతులు వివరించారు. గతంలో డి. ఎం. కె. పార్టీ వేర్పాటు నినాదాలు చేసిన విషయాన్ని గురించి శ్రీ కృష్ణమూర్తి ప్రస్తావిస్తూ, కాశ్మీర్ ఒప్పందం కుదిరే ముందు షేక్‌అబ్దుల్లా, తమిళనాడు ముఖ్యమంత్రి శ్రీ కరుణానిధితో సమావేశం జరిపిన విషయాన్ని తేలికగా కొట్టిపారవేయరాదన్నారు.

శ్రీ కరుణానిధితో సమావేశానంతరం షేక్ విలేకరులతో మాట్లాడుతూ, తాను ఎక్కువ అధికారాలు కోరుతున్నప్పుడు, ఇతర రాష్ట్రాలకు ఎక్కువ అధికారాలు ఉండకూడదని తాను ఎలా చెప్పగలనని అన్నారని శ్రీ మూర్తి పేర్కొంటూ, షేక్ రాజీయంగానంచుకుడని, శ్రీమతిగాంధి తన చర్యకు విచారపడేరోజు తప్పక వస్తుందని అన్నారు.

స్వర్గీయ నెహ్రూ, తదితర నాయకులు రాజ్యాంగంలో 370వ అధికరణం తాత్కాలికం మాత్రమేనని చెప్పారని,ఇప్పుడు దానిని శాశ్వతంగా చేయడానికి చేసే ప్రయత్నం దిగ్భ్రాంతి కలిగించేదిగా ఉన్నదని శ్రీ శర్మ అన్నారు.

బర్మా షెల్ సంస్థకు కేంద్రం ఆదేశం

న్యూఢిల్లీ,మార్చి 5 : భారతదేశంలో తమ భావిని గురించి చర్చలు జరుపుతున్న సమయంలో తమ లక్ష్యాలను అమ్మరాదని బర్మా షెల్‌సంస్థను భారతప్రభుత్వం ఆదేశించింది.

పెట్రోలియం శాఖ ఉపమంత్రి శ్రీ పి. డి. రుగెలు నిన్న లోక్ సభలో ఒక ప్రశ్నకు లిఖితపూర్వక సమాధాన మిస్తూ, తమ అవసరాలకు మించి ఉన్న స్థిర, చరాస్తులను అమ్మివేయదలిచినట్లు బర్మాషెల్, కంపెనీ కేంద్రప్రభుత్వానికి తెలిపిందనీ వీటిలో స్టోరేజి టాంకులు, లారీలు, పైపులు మొదలయినవి ఉన్నాయనీ చెప్పారు.

బంధరులో ధరవరలు

బందరు, మార్చి 5 : బడ్జెటులో ధరలు పెరిగిన వస్తువుల్లో సిగరెట్లు మినహా ఇతర సరుకులు టోకు, చిల్లర వర్తకులు పెంచటం జరగలేదు. వాడకందారుల్లో కొనుగోలు శక్తి తగ్గిపోయి అత్యవసర పరిస్థితిలోనే కొంటున్నారని, పాత ధరలకే సరుకులిస్తామని టోకు వర్తకులు అనుగుతున్నా చిల్లర వర్తకులు కొనుగోలు చేయుట లేదని తెలుస్తున్నది.

బడ్జెటుకు 10 రోజులముందే కొన్నిరకాల సరుకులు డెటర్జెంటు బిళ్లలు, డెటర్జెంటు పవుడర్లు (బట్టలు వుతికేవి) 10 శాతం ధర పెరిగినా, విడుదల కానందున పాత ధరలకు లోడు ఆదనపు బహుమతులు, స్కీము పెట్టినా అమ్మకం కానటంలేదని టోకు వర్తకులు చెపుతున్నారు.

హార్లిక్సు సీసాలు సీసాకు రు. 1—07 పైసలు పెరిగినా, టోకు చిల్లర వర్తకులు ఇంకా పాతధరలకే ఎన్నికానంసీనా యిస్తున్నారు.

టాయిలెట్ సామాగ్రి, షాంపూలు కూడా పాత ధరలకే డజనుకు ఒకటి ఉచితంగా కూడా ఇవ్వగలమని టోకు వర్తకులు చెపుతున్నారు. గత ఏడాదినుండి టాయిలెట్ సామాగ్రి 50 శాతం అమ్మకం పడిపోయిందంటున్నారు.

ప్రభుత్వ చౌక డిపోల్లో నెలకు 10 కిలోల వంతున సరఫరాచేసే బియ్యం కిలో రు. 1—60 పైసలు అయినా మార్కెటులో రు. 1—60 లేక 1—65 పైసలు బాహాటంగా బియ్యం అభించుతున్నాయి. నూనెధర కొద్దిగా తగ్గింది.

చౌక డిపోల్లో కంట్రోలుధరకు అమ్మే బట్టలుగాని, కిరసనాయిల్‌గాని విడుదుల కావటంలేదని డిపోలవారు అంటున్నారు.

మొత్తంమీద భారీఎత్తున సరుకులుకొని నిల్వచేసి హెచ్చుధరకు అమ్మేదారులు ఎవరూ ఇపుడు ఇక్కడ రంగంలో లేకుండాపోయారు.

మామూలు (పాత) ధరలకు సరుకుల విడుదలకు కంపెనీల తరపున పనిచేసే అమ్మకపు ప్రతినిధులు ఎంత కృషిచేస్తున్నా ఆశించినంత అమ్మకాలుకావటంలేదని, అన్నిచోట్ల ఇలానే వున్నట్లు కూడా అంటున్నారు.(స్వ.వి.)

మీరు నమ్మకమైన విక్రేత నుంచి మీ వాచ్ కొంటే మీకు శ్రేయస్కరం అనిపిస్తుందికదూ!

టైమ్‌స్టార్ విక్రేతనుంచే

OBM/1711 Tel.

ఇండో-ఫ్రెంచ్ టైమ్ ఇండస్ట్రీస్ లిమిటెడ్
12 కిర్కాగ్ రోడ్, ఎస్. ఎ. రోడ్, గోరేగాన్(వెస్ట్), బొంబాయి-400 062.
TIMESTAR టైమ్‌స్టార్ భారతదేశపు వాచ్‌లు

ఆంధ్రప్రదేశ్‌కు డిస్ట్రిబ్యూటరు :
సి. జె. సేత్ ఏజన్సీస్, 2, బందర్ వీధి, మద్రాసు-1
★డీలర్లు : నాగరాజు బదర్స్, మెయిన్ రోడ్, విశాఖపట్నం ★ వాచ్ హౌస్, మెయిన్‌రోడ్, విశాఖపట్నం ★షేక్ మీరా & సన్స్, పార్కురోడ్, విజయవాడ ★ఖంజాని రేడియో హౌస్, ఆదోని, హైదరాబాద్ ★బెస్ట్‌ఇండ్ వాచ్‌కో,మెయిన్‌రోడ్,కాకినాడ ★సాంబశివ వాచ్ కో,మెయిన్‌రోడ్, కాకినాడ ★ఆషావాచ్‌కో, అబిడ్‌రోడ్, హైదరాబాద్ ★దావూద్ వాచ్ కో, గుల్జార్‌హౌస్, హైదరాబాద్ ★ నోబుల్ వాచ్ కో, అబిడ్‌రోడ్, హైదరాబాద్ ★ హీరా & కో , అబిడ్ రోడ్, హైదరాబాద్ ★ రాయల్ వాచ్ కో, అబిడ్ రోడ్, హైదరాబాద్.

ఆంధ్రప్రదేశ్ స్మాల్ స్కేల్ ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్

టెండరు నోటీసు

పై కార్పొరేషన్‌కు చెందిన సనత్ నగర్ (హైదరాబాద్) / నాచారం, విజయవాడ, కడప,విశాఖపట్నం, వరంగల్, సామర్లకోట, నిజామాబాద్, తిరుపతి, ఒంగోలు సందర్భ రా మెటీరియల్ సర్వీసింగ్ సెంటర్లకు భారీ ప్రమాణంలో కోక్, బొగ్గు, దుక్కాయిరుము, ఇకుము మరియు ఉక్కు సామగ్రి—అనగా ఆంగిల్స్, బీమ్సు, ఛానల్స్, జాయిస్ట్స్, ప్లేట్స్, రౌండ్స్, షీట్సు స్క్వేర్స్ వగైరాలను 1975-76 సంవత్సరంలో హాండ్లింగ్, రవాణా పనులకు రవాణాదారులు కంట్రాక్టర్లు, లారీ యజమానులు వగైరాలనుండి సీలువేసిన టెండర్లుకోరడమైనది.

(1) పై న తెలిపిన ప్రదేశములలో రైల్వే స్టేషన్లు యార్డులవద్దను, హైదరాబాద్, విజయవాడ మరియు విశాఖపట్నంలలో ఉత్పత్తిదార్ల సాకు యార్డులనుండి పై తెలిపిన కార్పొరేషన్ రా మెటీరియల్ సర్వీసింగ్ సెంటర్లకు

(2) సనత్ నగర్, నాచారం, విజయవాడ, విశాఖపట్నంలలో గల కార్పొరేషన్‌కు చెందిన రా మెటీరియల్ సర్వీసింగ్ సెంటర్లు, మరియు రైల్వే స్టేషన్లు / రైల్వే యార్డులు మరియు ఉత్పత్తిదార్ల సాకు యార్డుల నుండి పై తెలిపిన యితర రా మెటీరియల్ సర్వీసింగ్ సెంటర్లకు రవాణా, హాండ్లింగ్.

పై తెలిపిన సామగ్రిలో హెచ్చు భాగము భారీ ప్రమాణంలో హైదరాబాద్, మౌలాలి, విజయవాడల నుండి రవాణాచేయవలసి యుంటుంది. రవాణా చేయవలసిన సామగ్రియొక్క సుమారు పరిమాణము వివరములు, టెండరు షరతులు డాకుమెంట్లలో తెలియపర్చబడినది. ఈ డాకుమెంట్లను కార్పొరేషన్ ప్రధాన కార్యాలయంలో, లేక సీనియర్ స్టోర్స్ ఆఫీసర్ వారి కార్యాలయం, రా మెటీరియల్ సర్వీసింగ్ సెంటర్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, సనత్‌నగర్ / విజయవాడ నుండియు మరియు స్టోర్స్ ఆఫీసర్స్, రామెటీరియల్ సర్వీసింగ్ సెంటర్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, కడప, విశాఖపట్నం, వరంగల్, సామర్లకోట నుండి వ్రాతపూర్వకమైన అభ్యర్థనతోబాటు పెట్టు 1కి రు. 10 (పది రూపాయలు) మాత్రం చెల్లించి అన్ని పని రోజులలోను 12—3—1975 వరకు పొందవచ్చును. ఈ డబ్బు తిరిగి యివ్వబడదు.

పై తెలిపిన రెండు వర్గముల పనులకు ఒక్కొక్క రా మెటీరియల్ సర్వీసింగ్ సెంటర్‌కు విడివిడిగా టెండర్లను దాఖలు చేయవలెను. ఒకటికంటే హెచ్చు ఆర్. ఎం. ఎస్. సి టెండర్లు పెట్టదలచినవారు, ఏ న సంఖ్యలో టెండరు డాకుమెంట్లు పొందవలెను.

టెండర్లు ఈ క్రింది సంతకపుదారునికి 20—3—1975 తేదీకి మించకుండా చేరునట్లు పంపవలెను. టెండర్లను 20—3—1975 తేదీన సా. 4 గంటలకు ఈ క్రింది సంతకపుదారునిచే లేక వారిచే నియమింపబడిన అధికారి/అధికార్లచే హాజరైన టెండరర్లు లేక వారిచే గుర్తింపబడిన ప్రతినిధుల సమక్షంలో తెరువబడును.

మేనేజింగ్ డైరెక్టర్,
ఆంధ్రప్రదేశ్ స్మాల్‌స్కేల్ ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్,
5-10-174, ఫతేమైదాన్ రోడ్, హైదరాబాద్-500004

పరు గొప్పది పని గొప్పది

TRADE MARK PERMITTED USER—THE GENERAL ELECTRIC COMPANY OF INDIA LIMITED

* శ్రీ కనుమ హార్డవేర్ ఇంజినీరింగు కంపెనీ, మెయిన్‌రోడ్, శ్రీకాకుళం * రామకృష్ణా ఇంజినీరింగ్ కంపెనీ, మెయిన్‌రోడ్, శ్రీకాకుళం * సన్ ఇంజినీరింగ్ కంపెనీ, బాబా గార్డెన్స్, విజయనగరం * శ్రీ కనుమ హార్డవేర్ ఇంజినీరింగ్ కంపెనీ, మెయిన్‌రోడ్, విజయనగరం * సన్ ఇంజినీరింగ్ కంపెనీ, ట్రంక్‌రోడ్, అనకాపల్లి * నాళం రాజారావు, కంచరపాలెం, విశాఖపట్నం * వేణుగోపాల్ ఇంజినీరింగ్ కంపెనీ, నాగవరపు బుర్జువ్వాయి సత్రం ఎదుట, రాజమండ్రి—1 * వేణుగోపాల్ ఇంజినీరింగ్ కంపెనీ, స్టేషన్ రోడ్, విజయవాడ * భారత్ ఇంజినీరింగ్ కంపెనీ, కాస్టింటు వీధి, విజయవాడ

ఢిల్లీలోని రక్షణసంస్థలో అగ్నిప్రమాదం

న్యూఢిల్లీ, మార్చి 5 : నిన్న అర్ధరాత్రి దాటిన తర్వాత కాబోతానోని ఒకప్పటి సంస్థలో అగ్ని ప్రమాదం సంభవించింది. విద్యుత్ ప్రసారలోపంవల్ల ఈ ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది. అగ్నిమాపక దళాలు మంటలను అదుపులోకి తెచ్చారు.

అమెరికా - ఇరాన్‌ల మధ్య పెద్ద ఆర్థిక ఒప్పందం

వాషింగ్టన్, మార్చి 5 : రానున్న అయిదు సంవత్సరాలలో ఇరాన్ అమెరికా నుంచి 1580 కోట్ల డాలర్ల మేరకు ఎన్నుపులు కొనుగోలు చేయడానికి నిర్ణయించే బ్రహ్మాండమైన ఆర్థిక ఒప్పందంపై అమెరికా — ఇరాన్‌లు నేడు సంతకాలు చేశాయి.

అమెరికా విదేశాంగ మంత్రి డాక్టర్ హెన్రీ కిసింజర్, ఇరాన్ ఆర్థిక మంత్రి హుంషాంగ్ అవ్వారీ ఈ ఒప్పందంపై సంతకాలు చేశారు. ఏ రెండు దేశాల మధ్య ఇంతవరకు ఇంతపెద్ద ఒప్పందం కుదరలేదని డాక్టర్ కిసింజర్ అన్నారు. ఈ ఒప్పందంలో ఇరాన్ నుంచి అమెరికా కొనుగోలు చేసే చమురును గురించి పేర్కొనబడ లేదు. కేవలం అమెరికా నుంచి ఇరాన్ కొనుగోలు చేసే ఎన్నుపులకు మాత్రమే ఇది పరిస్తుంది. 640 కోట్ల డాలర్లతో ఎనిమిది రియాక్టర్లు, 500 కోట్ల డాలర్లతో అమెరికన్ ఆయుధాలను ఇరాన్ కొనుగోలుచేస్తుంది.

—:o:—

కంచెర్ల శ్రీరామమూర్తి మృతికి శాసనసభ సంతాపం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, మార్చి 5 : వారుప్రమాణంలో మాజీ శాసనసభ్యుడు శ్రీ కంచెర్ల శ్రీరామమూర్తి మృతి చెందినందుకు ప్రగాఢ సంతాపం వ్యక్తపరుస్తూ ఆంధ్రప్రదేశ్ శాసన సభలో నిన్న ఒక తీర్మానం ఆమోదించారు. ఆయనపట్ల గౌరవ సూచకంగా సభవారు రెండు నిముషాలు మౌనం పాటించారు. ముఖ్య మంత్రి సభనాయకుడు శ్రీ వెంగళరావు సంతాప తీర్మానం ప్రతిపాదించి శ్రీ శ్రీరామమూర్తికి శ్రద్ధాంజలి ఘటించారు.

మంత్రులు శ్రీ యకలాపు లక్ష్మణదాసు శ్రీ రాజా సాగి సూర్యనారాయణరాజు శ్రీభాట్టం శ్రీరామమూర్తి, సర్వశ్రీ పి. సన్యాసిరావు (క) ఎన్. శ్రీనివాసులరెడ్డి (ఎన్.డి.ఎ) ఎ.శ్రీరాములు (పి.డి) పి. వి. జి. రావు (ఇం) శ్రీమతి జె. ఈశ్వరీబాయ్ (రిపా) శ్రీయుతులు ఎం.ఆర్. అప్పారావు, గం ధ్రాన సూర్యనారాయణ ఎం. ఆర్.డిన్,ఎం. నారాయణరెడ్డి (కాం) మాట్లాడుతూ, విద్య, సాంఘిక రంగాలలో స్వర్గీయ శ్రీరామమూర్తి చేసిన సేవలను ప్రస్తుతించారు.

అల్లు రామలింగయ్యకు పుత్రవియోగం

మద్రాసు, మార్చి 5 : లాంబరం క్రిస్టియన్ కళాశాల విద్యార్థి, సుప్రసిద్ధ హాస్య నటులు శ్రీ అల్లు రామలింగయ్య రెండవ కుమారుడు అల్లు వెంకటేశ్వరరావు ఫిబ్రవరి 22వ తేదీ ఉదయం కళాశాలకు వెళ్లి నుంచో వెదుకుతూండగా ప్రమాదవశాత్తు ఎలక్ట్రిక్ స్తంభం గుద్దుకుని అక్కడికక్కడ మరణించాడు. ఇతని వయస్సు 18 సంత్సరాలు.

కొత్త నటులు కావలెను

మా చిత్రములో నటించుటకు ఉత్సాహము కలిగి 20—30 సం. లోపు వయసుగల యువకులు ఎవ 2ఫొటోలతో 35 పైసల స్టాంపులు జతచేసి ఈ నెల 15వ తేదీలోగా పంపవలెను.

SREE PICTURES,
Durga Agraharam,
VIJAYAWADA—2.

నే డే ప్రా రం భం

కొత్తదనం కోరే వారికి శుభవార్త

యువతరం, పెద్దలు అభిరుచులకు అపూర్వ రూపకల్పన, అందము, సమ్మోహకం, మన్నిక పేరెన్నికగల అన్ని కంచెనీల పాదరక్షలు సరసమైన ధరలకు లభించే ప్రత్యేకమైన మా షోరూమ్ గాంధీనగరం విజయవాడ నందు 6—3—75 న ఉదయం మా 23 వ బ్రాంచ్ ద్వారా ప్రారంభించుచున్నాము.

ప్రత్యేకత: విజయా బ్రాండ్ చెప్పల్స్.

విజయా షూ మార్టు,

హెడ్ ఆఫీసు : విశాఖపట్నం—4., హోల్‌సేల్ : మాకానివారి వీధి, విజయవాడ—3
ఫోను : 75994

మద్రాసు—సెలెక్టు టాకీస్‌లో 7—3—1975 శుక్రవారం మొదలు

(ప్రతిదినం: మ. 2—45, సా. 6—30, రా. 9—45) (ఒక్క వారం మాత్రమే)

తారాగణం : చలం, విజయలలిత, గిరిబాబు, రమాప్రభ, పద్మనాభం, ప్రభాకరరెడ్డి

పెత్తందారుల దౌర్జన్యాలకి అమాయకులు ఎలాంటి బాధలు పడతారో చూడండి!....

బిగ్గెస్ట్ ఎంటర్‌టైనర్

ఛైర్మన్ చలమయ్య

నిర్మాత: జి. రామిరెడ్డి
దర్శకత్వం: ఎన్. పద్మనాభరెడ్డి
సంగీతం: టి. చలపతిరావు

అత్యుత్తమ కథనం, నీడెడ్ నవభారత్ సైజాంక్రీత్రకరావు

THARAKARAM